తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 189 | శనివారం 30 –11– 2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు

- అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యం
- దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులకు పెద్దపీట
- పూర్తిస్థాయి సిబ్బందితో గృహ నిర్మాణ శాఖ బలోపేతం
- లబ్ధిదారు ఆసక్తి చూపితే అదనపు గదుల నిర్మాణానికి అనుమతి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్‌లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని.. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖ పరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశించారు.ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు



సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం!

- ఇండియా కూటమిలో బీటలు
- ఆమ్ ఆద్మీ పార్టీతో తెగతెంపులు
- ఆప్‌తో పొత్తు ఉండబోదని కాంగ్రెస ప్రకటన`

**తెలంగాణ ముచ్చట్లు, ఢిల్లీ:**

ఇండియా కూటమిలో బీటలు వారుతున్నాయి. కూటమిలో భాగమైన ఆమ్ ఆద్మీ పార్టీతో కాంగ్రెస్ సంబంధాలు తెగతెంపులు చేసుకున్నట్లు తెలుస్తోంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే దీనికి పునాది పడింది. తాజాగా కాంగ్రెస్ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌తో పొత్తు ఉండబోదని హస్తం పార్టీ శుక్రవారం తేల్చి చెప్పింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లలో పోటీ చేయబోతున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ ప్రకటించారు. ఢిల్లీ కాంగ్రెస్ సీఎం అభ్యర్థి విషయంలో ఎన్నికల తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ తాజా ప్రకటనతో దేశ రాజధాని హస్తినాలో ఆప్, బీజేపీ, కాంగ్రెస్ తలపడనున్నాయి. దీంతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ట్రయాంగిల్ ఫైట్ జరగనుంది.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కొత్త ఏడాది ప్రారంభంలోనే జరగనున్నాయి. ఇప్పటికే ఆప్ అధినేత కేజ్రీవాల్ 11 మంది అభ్యర్థులను ప్రకటించేశారు. ఇక బీజేపీ కూడా ఎన్నికల కోసం

మిగతా 2లో



## ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం!

- ఫుడ్ పాయిజన్ వెనుక ఒక అదృశ్య శక్తి పనిచేస్తోంది
- బాధ్యులు అయిన అధికారులను కూడా సస్పెన్షన్ చేశాం
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని మంత్రి ఆరోపణలు

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

రేవంత్ రెడ్డి పాలనను అడ్డుకోవాలని చూస్తున్నారని.. ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. వాంకిడిలో చనిపోయిన విద్యార్థి కుటుంబానికి ఒక ఇందిరమ్మ ఇల్లు, ఒక ఉద్యోగం ఇస్తున్నామన్నారు. గురుకుల విద్యార్థిని మరణాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారన్నారు. మా ప్రభుత్వంలో ఇది మొదటి ఇన్సిడెంట్.. చాలా బాధగా ఉందన్నారు. నిమ్స్‌లో ఆ అమ్మాయికి స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇచ్చామని, కానీ ఆమె చనిపోయిందన్నారు. మీ ప్రభుత్వంలో ఎవరినైనా చనిపోతే ఆదుకున్నారా? అంత బాధ మీకు ఉంటే ఆ అమ్మాయి

మిగతా 2లో

## రైతులకు ఏ కష్టం రాకుండా చూసుకున్నాం

- మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

బీఆర్ఎస్ మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు గంగుల కమలాకర్ పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం ఖమ్మం లోని పత్తి మార్కెట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పత్తి రైతులతో నేరుగా మాట్లాడి.. రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు ఏ కష్టం రాకుండా చూసుకున్నామని అన్నారు. పత్తి ధర తగ్గింపుపై మార్కెట్ అధికారులను హరీష్‌రావు ప్రశ్నించారు. రైతుబంధు వస్తుందా అని రైతులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేయడం లేదని.. పెట్టుబడికి కష్టంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీల పేరుతో రైతుల భూములు లాక్కోడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్‌రావు అన్నారు.



**సీఎం రేవంత్ రెడ్డికి హరీష్‌రావు సవాల్**

కాగా రంగనాయక్ సాగర్ దగ్గర హరీశ్‌రావు ఇరిగేషన్ భూములు ఆక్రమించాడంటూ ముఖ్యమంత్రి నిరాధార ఆరోపణలు చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. తాను నిబంధనలకు లోబడి ధరణి ద్వారా భూమిని కొనుగోలు చేశానని, ఒక్క గుంట కూడా ఆక్రమించలేదని స్పష్టం చేశారు. తనపై

మిగతా 2లో

## 40 కులాలను ఓబీసీలో చేర్చాలి

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తీర్మానం కేంద్ర ఓబీసీ జాబితాలో లేకుండా పోయిన 40 కులాలను వెంటనే కలిపేందుకు చర్యలు తీసుకోవాలని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని రాష్ట్ర బీసీ కమిషన్ తీర్మానించింది. ఇటీవల బహిరంగ విచారణల్లో వినతులపై ఖైరతాబాద్‌లోని కార్యాలయంలో కమిషన్ శుక్రవారం సమీక్షించింది. రాష్ట్ర బీసీ జాబితాలో 130 కులాలు ఉండగా, కేంద్ర ఓబీసీ జాబితాలో రాష్ట్రానికి చెందిన 90 కులాలు మాత్రమే ఉన్నాయని, మిగతా 40 కులాలను చేర్చేందుకు వివిధ సంఘాలు ఇచ్చిన వినతులపై కమిషన్ చర్చించింది.


## ఒకరిపై ఒకరం విమర్శలు చేసుకుంటుంటే గెలుస్తామా?

- మహారాష్ట్రలో ఓటమిపై ఖర్గే కీలక వ్యాఖ్యలు
- ఐక్యత లేకపోవడం, పరస్పర విమర్శలు దెబ్బతీశాయన్న ఖర్గే
- కలిసికట్టుగా లేకుంటే ప్రత్యర్థులపై ఎలా పోరాడాగలమన్న ఖర్గే
- ఈ ఫలితాల నుంచి పాఠాలు నేర్చుకోవాల్సి ఉందన్న ఏఐసీసీ అధ్యక్షుడు

**తెలంగాణ ముచ్చట్లు, హర్యానా:**


హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో

మిగతా 2లో



# యాసంగికి రైతు భరోసా

- అన్నదాతల్లో ఆశలు
- ఎకరానికి రూ.7500 పంపిణీకి కసరత్తు
- అసెంబ్లీ సమావేశాల్లోగా స్పష్టత
- గతంలో 12 సార్లు పెట్టుబడి సాయం
- జిల్లాలో రైతుల అభిప్రాయాల సేకరణ
- 1.77 లక్షల ఎకరాల్లో యాసంగి సాగు అంచనా



**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

జిల్లాలో వానాకాలం సాగు ముగిసింది. ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్నాయి. యాసంగి సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. గత ప్రభుత్వం రైతు బంధు పేరిట పెట్టుబడి సాయం అందించింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట పెట్టుబడి సాయం అందజేస్తామని ప్రకటించింది. రైతు భరోసాపై స్పష్టత లేకపోవడంతోఏడాది గడిచినా అమల్లోకి రాలేదు. దీంతో ఈసారి యాసంగి నుంచి రైతు భరోసా కింద రెండు పంటలకు రూ.15 వేలు అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరానికి రూ.5 వేలు ఇవ్వగా రైతు భరోసాలో కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగికి ఎకరానికి రూ .7500 అందించనున్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో జూలైలో 24 వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రైతుల నుంచి రైతు భరోసాపై అభిప్రాయాలు, సూచనలు, సలహాలను సేకరించారు. రైతు భరోసా ఎన్ని ఎకరాలకు ఇవ్వాలి? సాగు చేసే భూములకు ఇవ్వాలా? అనే అంశాలపై ఆరా తీశారు. దీనికి అనుగుణంగానే సంక్రాంతి నుంచి రైతు భరోసాను అందించే విధంగా విధి విధానాలను ఖరారు చేయాలని నిర్ణయించారు. డిసెంబరు 2వ వారంలో నిర్వహించే శాసనసభ సమావేశాల్లో రైతు భరోసాపై స్పష్టత రానుంది. కౌలు రైతులకు సంబంధించి కూడా రూ.12 వేల చొప్పున సాయం అందించనున్నట్లు ప్రకటించారు. వీటిపై కూడా విధి విధానాలు వస్తాయని భావిస్తున్నారు.

**గతంలో 12 సార్లు పెట్టుబడి సాయం**

గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద 2018 నుంచి రైతు బంధు పథకాన్ని అమలు చేసింది. మొదట ఎకరానికి రూ.4 వేల చొప్పున అందజేశారు. ఆ తరువాత రూ.5 వేలకు పెంచి రెండు పంటలకు రూ.10 వేల సాయం అందించారు. గతేడాది వరకు వానాకాలం, యాసంగి సీజన్‌లలో 1,29,407 మంది రైతులకు రూ.260.20 కోట్లు చెల్లించారు.

**కౌలు రైతులకు ఊరట లభించేనా?**

గత ప్రభుత్వం

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
శనివారం 30 –11–2024





# ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం!

మొదటి పేజీ తరువాయి

కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో చాలా ఇన్సిడెంట్లు అయ్యాయి కానీ ఒక్క సారి కూడా అక్కడికి వెళ్ళలేదన్నారు.మా ప్రభుత్వంలో ఫుడ్ పాయిజన్ ఘటనకు బాధ్యులు అయిన అధికారులను కూడా సస్పెన్షన్ చేశామన్నారు. ఫుడ్ పాయిజన్ వెనుక ఒక అదృశ్య శక్తి పనిచేస్తుందని తెలిసిందన్న మంత్రి.. పూర్తి స్థాయి విచారణ చేస్తున్నామన్నారు. ప్రభుత్వాన్ని నడవకుండా చేయాలని ఒక ప్రణాళికతో డ్రామాలు చేస్తున్నారన్నారు. లగచర్లలో కలెక్టర్‌ను మర్డర్ చేయాలని చూశారని మంత్రి అన్నారు. మీరు మల్లన్న సాగర్ భూనిర్వాసితుల ఉసురు తీసుకోలేదా అంటూ ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయం కోసం 254 ఎకరాలు భూ సేకరణ చేస్తామన్నారు. గతంలో మహబూబాబాద్‌లో గిరిజనులను కొట్టించి మళ్ళీ అక్కడ మహా ధర్నా ఎలా చేస్తారని ప్రశ్నించారు.ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వం 5 ఏండ్లు అధికారంలో ఉంటుంది అది కూడా తెలవదా కేటీఆర్ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్ సోదరి లోపల ఉన్నన్ని రోజులు మంచిగానే ఉన్నాడన.. కానీ బయట వచ్చిన నాటి నుండి భయపడుతున్నాడన్నారు. కవిత, హరీష్ ఒక్కటయ్యారని కేటీఆర్ భయపడుతున్నారన్నారు. కేసీఆర్ కవితకు ప్రియారిటీ ఇస్తున్నారు అని కేటీఆర్ భయపడుతున్నారన్నారు. మా ఏడాది పాలనలో ఏమి చేశామో మేము చెపుతామన్నారు. ఆర్ ప్రవీణ్ కుమార్ కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని గతంలో బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారని మంత్రి పేర్కొన్నారు. గతంలో 99 కోట్ల రూపాయలు టెండర్లు లేకుండా ఖర్చు చేశారన్నారు. 103 బీఆర్ఎస్ నేతల బంధువుల భవనాలు గురుకులాలకు కిరాయికి ఇచ్చారన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వాళ్ళ అనుచరగణం లక్షల రూపాయల గతంలో వసూలు చేశారని ఆరోపించారు. దళిత ఓటర్లను తన వైపుకు తిప్పుకోవడానికి బీఎస్పీలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జాయిన్ అయ్యారని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని.. ఆయన అనుచరగణం ఉన్నారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. గతంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక మాఫియా నడిపాడన్నారు. మాపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న పెయిడ్ సోషల్ మీడియా వాళ్లకు భార్యలు తల్లులు లేరా.. పరిమితికి మించి ప్రభుత్వంపై కామెంట్స్ చేస్తున్నారన్నారు.

# గుజరాతీ గులాంలు.. ఢిల్లీ కీలుబొమ్మలతో తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదం : కేటీఆర్

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**



గుజరాతీ గులాంలు.. ఢిల్లీ కీలుబొమ్మలతో తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి కచ్చితంగా ప్రమాదం ఉంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ సమాజానికి స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామ రక్ష. గులాబీ పార్టీవోడు ఉండాలి తప్ప గులాంల పార్టీవోడు కాదు అని కేటీఆర్ తెలిపారు. దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రసంగించారు.

1956లో జరిగిన ఒక్క పొరపాటుకు 2014 వరకు అన్యాయం జరిగింది. ఒక్క పొరపాటుకు మూడు తరాలు క్షోభ అనుభవించాయి. తెలంగాణ వచ్చిందని ఉద్యమ యాది ఎందుకు అనుకుంటే పొరపాటు అవుతుంది. నిన్నటి పోరాటంలో హీరోలు, విలన్లు ఎవరో తెలిపితే.. ఈతరం జాగ్రత్త పడుతది. ఎవర్ని ఎక్కడ పెట్టాల్నో అక్కడ పెడుతుది. శత్రువులు కుట్రలు చేస్తూనే ఉంటారు. ప్రత్యర్థులు దాడులు చేస్తూనే ఉంటారు. తెలంగాణ ఏర్పాటుతో నష్టపోయిన శక్తులు ఏదో రూపంలో పెత్తన కోసం ఆరాటపడుతూనే ఉంటారు. కేసీఆర్ సీఎం పదవి నుంచి దిగిపోగానే నిన్నటి వరకు అణిగిమనిగి ఉన్న కొన్ని శక్తులు ఎలా రెచ్చిపోతున్నాయో ఆలోచించండి. సమైక్యాంధ్రుల సంచులు మోసిన తెలంగాణ ద్రోహులు తెలంగాణ అస్తిత్వం మీద దాడి చేస్తున్నారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రి అంటుడు.. సోనియమ్మ లేకపోతే తెలంగాణ అడుక్కుతింటుండే అని అహంకారంతో మాట్లాడుతున్నాడు. తెలంగాణ విద్యార్థుల ఆత్మబలిదానాలను, పోరాటాలను కించపరుస్తున్నాడు. తల్లిని చంపి బిడ్డను వేరు చేసిండు అని ఒకాయన అంటడు. ఒక గుజరాతీ వచ్చి విడిపించిండు.. మరో గుజారతీ వచ్చి అభివృద్ధి నేర్పిస్తుండు అని ఒకాయన అంటున్నాడు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి మలిదశ ఉద్యమం వరకు అవమానించే విధంగా నోరు పారేసుకుంటున్నారు. గుజరాతీ గులాంలు, ఢిల్లీ కీలుబొమ్మలతో తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి కచ్చితంగా ప్రమాదం ఉంది. తెలంగాణ సమాజానికి స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామ రక్ష. గులాబీ పార్టీ వోడు ఉండాలి తప్ప గులాంల పార్టీవోడు కాదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమంపై ఎక్కుపెట్టిన నాయకుడు సీఎం అయిండు.. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తా అని రెచ్చిపోతున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లను కాదు.. తెలంగాణ ఆనవాళ్లను చెరిపేయాలనుకుంటున్నాడు. తెలంగాణ రాజముద్రలోని కాకతీయ కళాతోరణం, చార్మినార్ తీసేస్తా అంటున్నాడు. దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నడు. మనందరం ప్రణమిల్లే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేస్తా అంటున్నడు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి స్థానాన్ని కబ్జా పెట్టి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి ఢిల్లీకి గులాంగిరి చేస్తున్నడు. నీళ్లు, నిధులు నియమాకాలు ఉద్యమ నినాదం కాదని నీలుగుతున్నాడు. ఇవి మమూలుగా తీసుకునే విషయం కాదు.. తెలంగాణ వీర చరిత్రను తుడిచివేసే ప్రయత్నం చేస్తున్నాడు. కచ్చితంగా తెలంగాణలోని కవులు, కళాకారులు, మేధావులు, ఉద్యోగ సంఘాలు.. ప్రతి బిడ్డ వీరిని చీల్చి చెండాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.



# ఫ్లై ఓవర్‌పై డివైడర్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**తెలంగాణ ముచ్చట్లు,సంగారెడ్డి:**

సంగారెడ్డి జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. ఆందోల్ మండలం కన్సాన్‌పల్లి గ్రామ శివారులో 161 జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌పైకి ఆర్టీసీ బస్సు దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 50 మంది ప్రయాణికులు ఉండగా, వారిలో 20 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోనున్న జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నారాయణఖేడ్ డిపోనకు చెందిన పల్లె వెలుగు బస్సు నారాయణఖేడ్ నుంచి జోగిపేటకు వెళ్తుండగా కన్సాన్‌పల్లి గ్రామ శివారు వద్దకు రాగానే అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది.



# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం!

మొదటి పేజీ తరువాయి

43 కమిటీలను ఏర్పాటు చేసింది. ఇందులో మహిళలు, యువకులు, ఎస్సీలు, ఓబీసీలు మరియు కేంద్ర పథకాల లబ్ధిదారులతో సంప్రదింపుల కోసం ఉద్దేశించిన ప్రచారాలు ఉన్నాయి. బీజేపీ రాష్ట్ర చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా ఆదేశాల మేరకు కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. నామినేషన్, మీడియా సంబంధాలు, ప్రచార కథనాలను సూచించడం, సోషల్ మీడియా, డాక్యుమెంటేషన్, డేటా మేనేజ్‌మెంట్, ప్రత్యేక పరిచయాలు మరియు లాజిస్టిక్‌లు వంటి వివిధ ఎన్నికల సంబంధిత పనుల కోసం కమిటీలు ఏర్పాటు చేశారు.

ఢిల్లీలో మొత్తం 70 నియోజకవర్గాలకు శాసనసభ ఎన్నికలు ఫిబ్రవరి 2025న లేదా అంతకు ముందు జరగాల్సి ఉంది. గతంలో అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 2020లో జరిగాయి.

ఎన్నికల తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అరవింద్ కేజ్రీవాల్ మూడవ సారి ముఖ్యమంత్రి అయ్యారు. ఢిల్లీ అసెంబ్లీ పదవీకాలం 2025 ఫిబ్రవరి 15తో ముగియనుంది.



# రాష్ట్ర గవర్నర్ ను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

**తెలంగాణ ముచ్చట్లు, ఆంధ్రప్రదేశ్**

ఏపీకి వచ్చిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్కవింద్ గౌరవార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చంద్రబాబు హాజరుకోవింద్, గవర్నర్, చంద్రబాబు మధ్య గంటపాటు భేటీఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ గౌరవార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ భేటీ జరిగింది. ఈ భేటీలో కోవింద్ కూడా పాల్గొన్నారు. కోవింద్, అబ్దుల్ నజీర్, చంద్రబాబు మధ్య ఈ సమావేశం దాదాపు గంట పాటు సాగింది. రాజ్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కూడా విచ్చేశారు.

భారత మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ రెండ్రోజుల పర్యటన నిమిత్తం నిన్న విజయవాడ వచ్చారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అధికారిక బంగ్లాలో కోవింద్ బస చేయనున్నారు. రేపు (శనివారం) కేఎల్ యూనివర్సిటీలో జరిగే స్నాతకోత్సవంలో కోవింద్ పాల్గొంటారు.

# ఒకరిపై ఒకరం విమర్శలు చేసుకుంటుంటే గెలుస్తామా?

మొదటి పేజీ తరువాయి



అంచనాలను అందుకోలేని రీతిలో ఉన్న పనితీరే పార్టీకి పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు.

పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో పార్టీని దెబ్బతీశాయన్నారు. ఈ విషయంలో క్రమశిక్షణ అవసరమని అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులపై మనం ఎలా పోరాడగలమన్నారు.

కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాల్సి ఉందన్నారు. పార్టీలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అందరం ఐక్యంగా ఉండాలని... ఇదే మన ఆయుధం అవుతుందన్నారు. పార్టీ విజయమే తన గెలుపు అని ప్రతి ఒక్కరూ భావించాలన్నారు.

పార్టీ బలంపై మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలని వ్యాఖ్యానించారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నూతనోత్సాహంతో పునరాగమనం చేసిందని, కానీ తర్వాత వచ్చిన మూడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం ఆశించిన విధంగా లేవన్నారు.నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ఇండియా కూటమి పార్టీలు రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయని, కానీ పనితీరు మాత్రం ఆశించిన విధంగా లేదన్నారు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారుతోందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలన్నారు. ఈవీఎంలు ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహాలను మార్చుకోవాల్సి ఉందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజల అజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యమన్నారు. మహారాష్ట్ర ఫలితాలతో నిరాశ చెందకుండా పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకు రావాలన్నారు.




# యాసంగికి రైతు భరోసా

మొదటి పేజీ తరువాయి

కౌలు రైతులను పట్టించుకోలేదనే విమర్శలు వచ్చాయి. కౌలు రైతులు వడ్డీలకు అప్పులు తెచ్చి కౌలుకు భూములు తీసుకొని వ్యవసాయం చేసి పకృతి వైపరీత్యాలతో నష్టపోయిన సంఘటనలు ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 గ్రామ పంచాయతీల పరిధిలో 80 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. ఏటా కౌలు ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో నీటి వసతి ఉన్న భూమి ఎకరానికి రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు కౌలు ధర పలుకుతోంది. ఈ పరిస్థితుల్లో రైతు భరోసాలో కౌలు రైతులకు కూడా ఊరట లభిస్తుందనే ఆశగా ఉన్నారు.

**యాసంగిలో 1.77 లక్షల ఎకరాల్లో సాగు అంచనా...**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి సీజన్ నుంచి రైతు భరోసా అందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుండడంతో రైతుల్లో ఆశలు మొదలయ్యాయి. జిల్లాలో యాసంగికి సంబంధించి 1.77 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనాలు వేసింది. ఇందులో వరి 1,74,311 ఎకరాలు, మొక్కజొన్న 1431 ఎకరాలు, నువ్వులు 362 ఎకరాలు, పొద్దు తిరుగుడు 810 ఎకరాలు, శెనగలు 178 ఎకరాలు, ఇతర పంటలు 317 ఎకరాలు సాగు చేస్తారని అంచనాలు వేశారు. యాసంగి సాగుకు 42,733 మెట్రిక్ టన్నులు ఎరువులు అవసరం అవుతాయని, అందులో యూరియా 21,811 మెట్రిక్ టన్నులు, డీఏపీ 3359 మెట్రిక్ టన్నులు, ఎంపీకేఎస్ 11,516 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 4607 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 1440మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు. సాగుకు వరి విత్తనాలు 18,500 క్వింటాళ్లు, మొక్కజొన్నకు 115 క్వింటాళ్లు, నువ్వులు 6 క్వింటాళ్లు, శెనగలు 18 క్వింటాళ్లు, ఇతర పంటలకు పది క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని అంచనాలు వేసి అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేసింది.



# రైతులకు ఏ కష్టం రాకుండా చూసుకున్నాం

మొదటి పేజీ తరువాయి


ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రికి వాటిని నిరూపించాల్సిన బాధ్యత ఉందని, ఆయన ఎప్పుడు వస్తారో చెబితే తాను ఆ భూమి వద్దకు వస్తానని సీఎం రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ప్రాజెక్టుల కోసం సేకరించిన భూమిని బదలాయించుకుని హరీశ్‌రావు రంగనాయక సాగర్‌లో ఫామ్‌హౌస్ నిర్మించారని వేములవాడలో బుధవారం జరిగిన ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేట మండలం మాసాన్‌పల్లిలోని పెద్దమ్మ ఆలయంలో గురువారం జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత హరీశ్ రావు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తనపై చేసిన ఆరోపణలకు స్పందించారు. ఒక్క గుంట భూమి ఆక్రమించినట్టు తన చరిత్రలోనే లేదని, ఆక్రమణల చరిత్ర ముఖ్యమంత్రికే ఉందంటూ ధ్వజమెత్తారు. ఆక్రమణలలో మునిగితేలే రేవంత్ రెడ్డికి అందరూ దొంగల్లానే కనిపిస్తారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ను అమలు చేయలేక ప్రతిపక్షంపై నిందలు వేస్తూ రేవంత్ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. 11 నెలల కాలంలో సీఎం, ఆయన మంత్రులు చేసిందేమీ లేదని విమర్శించారు. లోపాలను ఎత్తిచూపుతున్న కేటీఆర్‌పై కేసులు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

**సీఎం బ్లాక్‌మెయిల్ రాజకీయాలు**

రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తెరలేపారని, ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేద న్నారు. బీఆర్ఎస్ ఎల్లప్పుడూ రైతులు, సామాన్యుల పక్షాన మాట్లాడుతూనే ఉంటుందని చెప్పారు. ఇక, వరి కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి, ఆ శాఖ కార్యదర్శి చెప్పే లెక్కలకు పొంతన లేదన్నారు. సన్నాలకు ఇస్తామన్న రూ.500 బోనస్ సంగతి పక్కనపెడితే కొనుగోళ్లు సరి గా లేక కనీస ధర కంటే రూ.500 తక్కువకు ధా న్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి రైతులకు ఎదురైందని హరీశ్‌రావు వాపోయారు. హరీశ్ వెంట మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, టీఎస్‌టీపీస్ మాజీ చైర్మన్ భిక్షపతి స్వామి, జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా, 9 నెలల శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరుతున్న 8047 మంది కానిస్టేబుళ్లకు హరీశ్ రావు ఎక్స్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా పది నెలల్లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రచారం మొదలు పెట్టిన రేవంత్ రెడ్డి ఈ కొలువులను తన ఖాతాలోనే వేసుకుంటారేమోనని ఎద్దేవా చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**తెలంగాణ ముచ్చట్లు, కథలాపూర్**



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెస్ వర్కర్లు, ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ సత్యప్రసాద్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులు పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించేలా చూడాలని సూచించారు. పరిసరాలను పరిశీలించి ఆవరణలో చెత్త చెదారం, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని ఆదేశించారు. ల్యాబ్‌ను పరిశీలించి ప్రయోగాలు ఎప్పటికప్పుడు జరిగేలా చూడాలన్నారు. హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయడంతో పాటు మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మురికినీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లించేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం తక్కళ్లపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రవాణా, కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను సీఈవో రాంప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కోరుట్ల ఆర్డీవో జికేందర్‌రెడ్డి, తహసీల్దార్ వినోద్, ఆర్ఐ నగేశ్, ప్రిన్సిపాల్ అనిత, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ బత్తుల నరేశ్, రైతులు ఉన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## హన్మకొండలో దీక్ష దీవాస్ ....

# పోరుగడ్డపై హోరెత్తిన గులాబీ దండు

- తెలంగాణ ఉద్యమాన్ని తలపించిన దీక్షదివాస్
- బిఆర్ఎస్ కార్యకర్తల్లో జోష్ నింపిన దీక్షదివాస్

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**





తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షా దివాస్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హన్మకొండ, జనగాం జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకులతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ శాసనసభ్యుడు తాటికొండ రాజయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను గుర్తుచేసుకుంటూ ,శుక్రవారం నిర్వహించిన దీక్షా దివాస్ ఉద్యమానికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను బయటపెట్టడం, మరోసారి ప్రజల్లో ఉద్యమజ్వాల రగిలించడం దీక్షా దివాస్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కేసీఆర్ నాయకత్వంపై ప్రజల మద్దతు ఇంతగొప్పగా కనిపించడం ఆనందకరమని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తప్పులను ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ ప్రజల తరపున పోరాటాన్ని కొనసాగిస్తుందని రాజయ్య అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగాం శాసనసభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఇతర ప్రముఖ నాయకులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఈల వేసి.... గోల పెట్టి..!

- వనసమారాధనలో స్మార్ట్ కిడ్జ చిన్నారుల అల్లరే అల్లరి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఇద్దరు పిల్లలు ఎవరైనా ఒకచోట చేరితే వారు చేసే అల్లరి అంతా ఇంతకాదు... అలాంటిది ఓ సాముహంగా పిల్లలంతా ఒకచోటకు చేరితే వారు చేసే అల్లరి మాటల్లో చెప్పలేం. కార్తీక మాసం పురస్కరించుకుని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో చెరుకూరి వారి మామిడితోటలో నిర్వహించిన వనసమారాధనలో పాఠశాల పిల్లలంతా ఓ చోటకు చేరి ఆటలు ఆడుతూ... పాటలు పాడుతూ ... ఈలలు వేస్తూ గోల గోల చేశారు. అల్లరి చేయడానికి కాదేది అనర్హం అన్న చందంగా వనమంతా కలియ తిరుగుతూ సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల ఆటల పోటీల్లో పాల్గొని బహుమతులు అందుకున్న చిన్నారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మధ్యాహ్నం సమయంలో పసందైన వంటకంబు పెట్టించి మరీ పాఠశాల యజమాన్యం పిల్లలందరినీ ఉత్సాహపరిచింది. ఈ కార్యక్రమంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య తదితరులు పాల్గొన్నారు.




## ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసింను కలిసిన బైరపాక ప్రభాకర్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ కాసిం ఇటీవల బాధ్యతలు స్వీకరించగా శుక్రవారం తెలంగాణ తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ హౌడ్ హాక్ సభ్యులు, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ నాయకులు బైరపాక ప్రభాకర్ ప్రొఫెసర్ కాసింను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.విద్యా రంగ అభివృద్ధికి కృషి చేయడంలో ప్రొఫెసర్ కాసిం విశేష పాత్ర పోషిస్తారన్న నమ్మకాన్ని ప్రభాకర్ వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యావేత్తలు, యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి గ్రీన్ సిగ్నల్...

# హర్షం వ్యక్తం చేసిన బిజెపి శ్రేణులు

- ఓరుగల్లు ప్రజలకు కేంద్రం నుండి మరో హామీ నెరవేర్పు

**కాజీపేట,తెలంగాణ ముచ్చట్లు:**



హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ పరిధిలో అయోధ్యపురంలో కేంద్ర ప్రభుత్వం నిర్మించనున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం మడికొండ చౌరస్తాలో మీడియా సమావేశం నిర్వహించారు వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు అరూరి రమేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాజీపేట రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్‌ను అప్‌గ్రేడ్ చేసి కోచ్ ఫ్యాక్టరీగా మారుస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీచేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఇటీవల గిరిజన వర్సిటీ ఏర్పాటు చేసిన కేంద్రం ఇప్పుడు కోచ్ ఫ్యాక్టరీని మంజూరు చేయడం పట్ల ప్రజల్లో ఉత్సాహం నెలకొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, తక్కల్లపల్లి రాజేశ్వరరావు, మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్, జలగం రంజిత్, కరుణాకర్, వెంకట్రావు, గడ్డం మహేందర్, పిట్టల రమేష్, దువ్వ నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జఫర్గడ్ ,తెలంగాణ ముచ్చట్లు:**

గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించాలని స్థానిక ఏఎస్ఐ రాజమౌళి అన్నారు... మండలంలోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజమౌళి మాట్లాడుతూ.... దేశంలో ఇప్పటికి ప్రజలు సైబర్ మోసాలకు గురవుతున్నరని దాని వలన 800కోట్ల రూపాయలు నష్టపోయారన్నారు. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసేందుకు నియమించబడిన పోలీసు కానిస్టేబుల్ గణేష్ మాట్లాడుతూ... దేశంలో రాష్ట్రంలో ఈ సైబర్ మోసాలు ఎక్కువ అయ్యాయని అన్నారు.మన మండలం లోనే 30మంది వరకు సైబర్ మోసాలకు గురయ్యారన్నారు. అలాగే ఆన్ లైన్ బెట్టింగ్,గేమింగ్, లోన్ యాపులు స్మార్ట్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకోవద్దని తెలిపారు. అలాగే డిజిటల్ అరెస్టులు, బ్యాంక్ సిబ్బంది నేరుగా మనకు ఫోన్ చేయడం,కస్టమర్ కేర్ వాళ్ళు మనకు ఫోన్ కాల్ చేయడం వంటివి ఉండవన్నారు. తదుపరి హెచ్ఎమ్ జయప్రకాశ్ మాట్లాడుతూ... సోషల్ మీడియాలో మన పేరు మీద ఉన్న అకౌంట్లతో మన మిత్రులను డబ్బులు అడుగుతూ హ్యాకర్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నరని, అమెజాన్ ఫ్లిప్కార్ట్ వంటి వాటిలో మనం ఆర్డర్ పెట్టినవి కాకుండా అసాంఘిక వస్తువులు వచ్చినట్టుగా సైబర్ నేరగాళ్లు కాల్ చేసి మోసం చేస్తారని ,వీటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులలో చైతన్యం తేవాలని కోరారు... కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి కవిత,కదారి వసంత,గాదె వెంకటస్వామి,వెంగల జితేందర్ ,దామెర ఉపేందర్ ,మోదుగ వనజాత, పొరిక మంజుల,భూక్యా వంశీకృష్ణ, ప్రశాంత.. విద్యార్థులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## 68వ ఎస్జిఎఫ్ఐ అండర్14 హాకీ టోర్నమెంట్ ను

# ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**హుజురాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ టౌన్ ప్రభుత్వ పాఠశాల మైదానంలో 68వ ఎస్జిఎఫ్ఐ రాష్ట్ర స్థాయి పాఠశాల అండర్14 బాల బాలికల హాకీ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎప్పటికప్పుడు ప్రోత్సాహం అందిస్తూ, యువ క్రీడాకారులను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా అనేక కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. అద్భుతమైన ప్రతిభను కనబరిచిన నిఖిత్ జరీనా, మహమ్మద్ సిరాజ్, జీవాంజి దీప్తి వంటి క్రీడాకారులకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చి పురస్కారాలతో పాటు నజరానాలు అందజేసిందన్నారు.తన చిన్ననాటి హాకీ అనుభవాలను గుర్తుచేసుకుంటూ, అదే మైదానంలో చిన్నతనంలో సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ హాకీ విజయం సాధించిన విషయాన్ని వివరించారు. క్రీడాకారుడిగా మొదలైన తన ప్రయాణం పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా మొదలై, చివరకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా కొనసాగిందని, ప్రస్తుతం ప్రజాప్రతినిధిగా సేవలందిస్తున్నట్లు తెలిపారు.పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంచి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశం పేరు గౌరవించడానికి ప్రయత్నించాలని ప్రేరణ నిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందే రాధిక, డీఈఓ, పూర్వ క్రీడాకారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.





## అక్రమ అరెస్టులకు బయపడే ప్రసక్తే లేదు

- పెద్దమందడి మండల బిజెపి ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి బిజెపి నాయకులను ముందుస్తు అరెస్టులు చేయడం ,గృహ నిర్బంధం చేయడం ప్రభుత్వ అసహనానికి నిదర్శనమని, అక్రమ అరెస్టులకు భయపడేది లేదని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురుకుల సమస్యలపై శుక్రవారం నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ నిరసన కార్యక్రమానికి వెళుతున్న పెద్దమందడి బిజెపి నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడం జరిగింది. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ మాట్లాడుతూ... హైద్రాబాద్ లో గురుకుల విద్యార్థుల సమస్యలపై బిజెపి నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి శ్రేణులను ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధం చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకలని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమని, నిరసనలు ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఉంటాయని, కానీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రయత్నాలను అడ్డుకోవడమే ఈ చర్యల ఉద్దేశం అని ఎద్దేవ చేశారు. ఈ నిర్బంధం మా ఆందోళనను అడ్డుకోలేవని, బిజెపి పార్టీ ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. అక్రమ అరెస్టులు, జైలు గోడలు మాకు కొత్త ఏం కాదని వీటికి కాషాయ కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని తెలియజేసారు. అరెస్ట్ అయినా వారిలో బీజేపీ నాయకులు పెద్దమందడి మండల ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ చీకరు చెట్టు తండా బూతు అధ్యక్షుడు హనుమంతు ,హిందూ నాయక్ , నార్య నాయక్, మరియు శంకర్ నాయక్ తదితరులు పాల్గొని వున్నారు.



## ఉత్తమ ప్రతిభ కనబరిచిన మౌనశ్రీ

**జఫర్గడ్ ,తెలంగాణ ముచ్చట్లు:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి గణిత టెస్ట్ లో మండంలోని తమ్మడపల్లి జీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని చిలువేరు మౌనశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ బహుమతిని అందుకుంది.ఈ సంధర్భంగా నిర్వహకులు మరియు తమ్మడపల్లి జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సీతారామయ్య,మరియు ఉపాధ్యాయ బృందం మౌనశ్రీనీ అభినందించారు.



## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన గట్టు మన్నెం

- రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమానికి హాజరు కావడం పట్ల హర్షం
- వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్నెం

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్ గాంధీభవన్ లో నేడు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశానికి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్నెం హాజరయ్యారు. ఈ సందర్భంగా గట్టు మన్నెం టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. గట్టు మన్నెం మాట్లాడుతూ.. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అంకితభావంతో చేసిన కృషి, దర్శానికత ఫలితంగానే పంచాయతీ రాజ్ ఏర్పడిందని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజీవ్ గాంధీ ఏ విధంగా బీజం వేసి ముందుకు తీసుకెళ్లారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు గాంధీభవన్ లో పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమంలో పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన కల్పించారని తెలిపారు. ఈ సమావేశానికి హాజరు కావడం పట్ల గట్టు మన్నెం హర్షం వ్యక్తం చేశారు.




## బాధిత కుటుంబానికి చేయూత

**జఫర్గడ్,తెలంగాణ ముచ్చట్లు:**

మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో ఇటివల చనిపోయిన పదిశాల సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, అతని చిన్న కుమారుడు ఎంలాకర్ చిన్న నాటి మిత్రులు రూ 3000, సాయంగా అందజేసారు.అలాగే విఘ్నేశ్వర యూత్ సభ్యులు 50కిలోల బియ్యాన్ని అందజేశారు . ఈ కార్యక్రమాల్లో మారపల్లి కరుణాకర్, సాయిరాం, హరీష్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
శనివారం 30 –11– 2024





## ఆకుల రాంబాయికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆకుల రాంబాయి 5వ రోజు కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆకుల రాంబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఆమెకు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, ఆకుల కుమార్, ఎర్రగట్టుగుట్ట దేవస్థానం డైరెక్టర్లు చల్లా సుమంత్ యాదవ్, సాయి చరణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి తో పాటు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు గ్రీన్ సిగ్నల్

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మెరుగైన విద్యా, వైద్య సేవల కల్పనకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఆయా నిర్మాణ ప్రదేశాలను పరిశీలించిన అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**100 పడకల ఆసుపత్రి నిర్మాణం**

స్టేషన్ ఘనపూర్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం 45.50 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఆసుపత్రి నిర్మాణం కోసం ఆర్టీసీ స్థలాన్ని అనుమతించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నేషనల్ హైవే నుండి ఆసుపత్రికి రాకపోక సౌకర్యాలు కల్పించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్**

జఫర్‌గడ్ మండలం కొనాయిచలం గ్రామంలో 21 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం 200 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్**

26 కోట్ల రూపాయలతో డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు లభించాయని, డిసెంబర్ మొదటి వారంలో టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

**ఇతర అభివృద్ధి కార్యక్రమాలు**

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి అనుమతులు పొందినట్లు వెల్లడించారు.
- ఫ్లైఓవర్ పక్కన వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం, వెటర్నరీ ఆసుపత్రి ఏర్పాటుకు సంబంధించి స్థలాలను పరిశీలించారు.
- స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ మెయిన్ కెనాల్ మరమ్మత్తులకు 148.76 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల, అధికారుల సహకారం అవసరమని సూచించారు.



## తేజస్వీ పాఠశాలలో జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన2024

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రశాంత్ నగర్ తేజస్వి పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన2024 కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, శాసన మండలి సభ్యులు అలుగువెల్లి నర్సిరెడ్డిలు హాజరయ్యారు.
విద్యార్థుల స్వాగతం మధ్య ప్రారంభమైన ఈ కార్యక్రమంలో సి.వి. రామన్, అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూలమాలలువేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే నాగరాజు ప్రదర్శనను ప్రారంభించారు.

**ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ**

విద్యార్థుల్లో వైజ్ఞానిక చింతన అభివృద్ధి చేయడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా



ర్థులకు 10,000 రూపాయల నగదు బహుమతి అందిస్తున్నట్లు చెప్పారు.
ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరూ కలిసి తమ ప్రతిభను ప్రదర్శించడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యాశాఖలో ప్రతిష్టాత్మకమైన మార్పులు జరుగుతున్నాయని, నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, డిఇవో వాసంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## కేసీఆర్ చిత్రాన్ని వీక్షించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

**వేలేరు/వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**

వరంగల్‌లోని పీవీఆర్ ఎస్ 2 చిత్రమందిరంలో నటుడు రాకింగ్ రాకేష్ నిర్మించి, నటించిన "కేశవ చంద్ర రమవత్" చిత్రాన్ని డాక్టర్ తాటికొండ రాజయ్య వేలేరు మండల ప్రముఖులతో కలిసి వీక్షించారు.
ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ, "ఈ చిత్రం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఉందని, రాష్ట్ర సమైక్య పోరాట చరిత్రను అద్భుతంగా ఆవిష్కరించిందని" ప్రశంసించారు. తెలంగాణ సంస్కృతి, స్ఫూర్తి, జీవన విధానాలను ఇందులో చక్కగా ప్రదర్శించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేలేరు మాజీ జెడ్పిటిసి చాడ సరితా రెడ్డి,వేలేరు మాజీ సర్పంచ్,మండల యువ నాయకులు గోవిందు సురేష్, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## మడికొండలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**

**కాజీపేట,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మడికొండ గ్రామంలో వేణుగోపాల స్వామి గుడి నుండి పోచమ్మగుడి వరకు సుమారు 37.5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రతి కాలనీ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, అంతర్గత రోడ్లు మరియు సైడ్ డ్రైన్ల నిర్మాణం నిరంతరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. కాలనీలలో ప్రజల నుంచి ఏవైనా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రవిచందర్, మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాసరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, మహిళ మండల అధ్యక్షురాలు నీలం రజిని సహా పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కల్గుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. తెలంగాణ స్టేట్ ఫుట్ బాల్ సబ్ జూనియర్, సీనియర్ బాలికల పోటీలలో పాల్గొన్న మెడల్ విజేతలకు శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. 40 ట్రాక్ సూట్స్ లను క్రీడాకారులకు అందజేశారు. క్రీడల్లో రాణించేందుకు అన్ని విధాల సహకారం అందించనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పిఇటి కె. ఆదర్శ్, తదితరులు ఉన్నారు.



## వైద్య పరికరాల జాతీయ విధానం(ఎన్ ఎండీపీ) అమలుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంది..?


- దిగుమతుల తగ్గింపునకు ఏదైనా కార్యాచరణ రూపొందించబడిందా..?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

నేషనల్ మెడికల్ డివైజెస్ పాలసీ (ఎన్ఎండిపి2023) అమలు కోసం దేశంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శుక్రవారం లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. సభలో ఆయన మాట్లాడుతూ.. దిగుమతులపై ఆధారపడటాన్ని 70 శాతానికి తగ్గించడానికి ఏదైనా ప్రణాళిక రూపొందించబడిందా..? అని..అడిగారు. దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. వైద్య పరికరాల జాతీయ విధాన అమలుకు చర్యలు తీసుకుంటున్నామని.. మంత్రిత్వ శాఖతోపాటు, ఫార్మాస్యూటికల్స్ విభాగంతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. నిర్దిష్ట వ్యూహాల అమలుకు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. దిగుమతులను తగ్గించేందుకు.. దేశీయంగా వైద్య పరికరాల తయారీని కేంద్రం ప్రోత్సహిస్తోందని తెలిపారు.

**వైద్య పరికరాల దేశీయ తయారీ ప్రోత్సాహం ఇలా..**

ప్రత్యేక లక్ష్యసాధనకు ఆర్థిక కేటాయింపుల గురించి.. ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నించడంతో.. కేంద్రమంత్రి వివరాలు ఇలా తెలిపారు. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ఫర్ ప్రమోటింగ్ డొమెస్టిక్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ మెడికల్ డివైసెస్ (PLI MD) పథకం ద్వారా దేశీయంగా తయారీని ప్రోత్సహించడం, వైద్య పరికరాల రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.



ఈ మేరకు కేంద్ర మంత్రివర్గం 20.03.2020న ప్రతిపాదనను ఆమోదించిందని, 202728 ఆర్థిక సంవత్సరం వరకు మొత్తం వ్యయం రూ. 3,420కోట్లుగా నిర్ణయించినట్లు ప్రకటించారు.

**ఆయా కంపెనీలకు ప్రోత్సాహకాలు..**

ఎంపిక చేసిన కంపెనీల నుంచి పెరుగుతున్న వైద్య పరికరాల అమ్మకాలపై 5 శాతం చొప్పున ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లువివరించారు.ఈ పథకానికి 32 మంది దరఖాస్తుదారులు ఎంపికయ్యారని, సంబంధిత అమ్మకాలు సెప్టెంబర్ 2024 వరకు రూ. 8039.63 కోట్లుగా ఉన్నట్లు పేర్కొన్నారు.

**వైద్య పరికరాల పార్కుల ప్రమోషన్ కోసం పథకం వైద్య పరికరాల యూనిట్లకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు దక్కేలా..**

2020 మార్చి 20న "మెడికల్ డివైస్ పార్కుల ప్రమోషన్" పథకం ఆమోదించబడిందని కేంద్ర సహాయ మంత్రి అనుప్రియా పటేల్.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డికి తన జవాబు ద్వారా వివరించారు. రూ. 400 కోట్లతో 2025 వరకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకానికి 16 రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు రాగా.... ఇందులో ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మధ్యప్రదేశ్ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని వైద్య పరికరాల పార్కుల్లో ఉమ్మడి మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం తుది ఆమోదం తెలిపిందని అన్నారు. తయారీ వ్యయం తగ్గించడానికి.. అలాగే పర్యావరణహితానికి కేంద్రం చర్యలు తీసుకుంటుందని వివరించారు.

## అమెజాన్ లో నేటి నుంచే మరో బంపర్ సేల్

- అమెజాన్ లో బ్లాక్ ఫ్రైడే సేల్
- నవంబరు 29 నుంచి డిసెంబరు 2 వరకు డిస్కౌంట్ సేల్
- పలు బ్యాంకుల క్రెడిట్ కార్డులపై 10 శాతం వరకు డిస్కౌంట్

**తెలంగాణ ముచ్చట్లు:**

ప్రముఖ ఈకామర్స్ పోర్టల్ అమెజాన్ లో మరో బంపర్ సేల్ కు తెరలేచింది. నేటి (నవంబరు 29) నుంచి డిసెంబరు 2 వరకు బ్లాక్ ఫ్రైడే సేల్ నిర్వహిస్తున్నారు. పలు బ్రాండెడ్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై తగ్గింపు ధరలు ప్రకటించారు. మొబైల్ ఫోన్లు, టీవీలు, ల్యాప్ టాప్ లు, ఫ్యాషన్ ఉపకరణాలపై ఆఫర్లు ఇస్తున్నారు. హెచ్ డీఎఫ్ సీ, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై 10 శాతం తక్షణ డిస్కౌంట్ లభిస్తుండగా... ఐసీఐసీఐ క్రెడిట్ కార్డుపై 5 శాతం డిస్కౌంట్ లభిస్తోంది.

## డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా నేరమే

**ఏపీ, తెలంగాణ ముచ్చట్లు:**

గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్)ని ఏపీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈగల్ చీఫ్ గా ఆకే రవికృష్ణను నియమించారు. మీడియాతో రవికృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా నేరమేనని చెప్పారు. డ్రగ్స్, గంజాయి నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తెలిపారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ (NDPS) చట్టం ఎంత కఠినమైనదో అందరికీ తెలియాలని చెప్పారు. ఈ చట్టం కింద విద్యార్థిపై కేసు నమోదైతే అతడికి చాలా నష్టం జరుగుతుందని అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నేత కేసీఆర్

## తెలంగాణకు పునర్జన్మనిచ్చింది కరీంనగరే!

- అలుగునూర్ 'దీక్షాదీవాస్' లో కేటీఆర్

**కరీంనగర్,తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం అసన్నమైందని, ఇందుకు ప్రజలందరు సంఘటితం కావాలని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ అలుగునూర్ లో జరిగిన కేసీఆర్ దీక్షా దివాస్ సభలో ఆయన మాట్లాడారు. అమలుకు నోచుకోని హామీలిచ్చి ప్రజలను పక్కదారి పట్టించే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు తిరబడే రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. నప్రభుత్వ ఒంటెద్దు పోకడలను అడ్డకట్ట వేసేందుకు ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. రేవంత్ అధికారం చేపట్టి సంవత్సర కాలం కావస్తుంది కదా ఒక్కసారి ప్రలలోకి జనం నీకు ఏలా షాపనార్ధాలు పెడుతున్నారో అర్థం అవుతుందన్నారు.ఎక్కడికైనా పోదాం ఏడాది పాలన ఎలా ఉందో ప్రజలు చెబుతారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలను ఓవైపు ప్రజలు చీదరించుకుంటున్నారని, అది చాలక కాంగ్రెస్ ప్రభుత్వ ఏముఖం పెట్టుకుని విజయటోత్సవాలు అర్థం కావడం లేదన్నారు. 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ ను స్థాపించి రాజీలేని పోరాటం చేశారని, చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించగలిగాడని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు కొనియాడారు. తెలంగాణకు పునర్జన్మనిచ్చింది కరీంనగర్ జిల్లాయేనని కరీంనగర్ ప్రజలు ఉద్యమ స్ఫూర్తి చూపకుంటే తెలంగాణ వచ్చేది కాదని ఆయన స్పష్టం చేశారు. సభలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎంఎల్ఏ గంగుల కమలాకర్ మాట్లాడుతూ... 2001లో ఉవ్వెత్తున ఎగసిన పడిన ఉద్యమానికి తలొగ్గే విధిలేని పరిస్థితుల్లో అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వక తప్పలేదన్నారు. ఎంతో మంది యువకులు ప్రాణ త్యాగాల పునాదులతో రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ తో పాటు తెలంగాణ ప్రజలకు దక్కుతుందన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ అడుక్కునే పరిస్థితి వచ్చన సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలీ గోటికి కూడా సరిపోడని ఏద్దవా చేశారు. ఈ సభలో మాజీ రాజ్యసభ్యుడు బండ ప్రకాష్,మాజీ ఎంఎల్ఏ లు సంకే రవిశంకర్, రసమయి బాలరకిషన్,టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామ క్రష్ణారావు, జిల్లా పరిషత్ మాజీ చేర్ పర్సన్ కమనుల్ల విజయ, మాజీ సివిల్ సప్లై కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ రవిందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ లు పాల్గొన్నారు.







## శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా వుండాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపిఎస్

**వరంగల్ క్రైమ్,తెలంగాణ ముచ్చట్లు:**

శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ పోలీస్ అధికారులకు సూచించారు. నెల వారి నేర సమీక్షలో భాగంగా పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.డిసిపిలు,ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు, నిందితుల అరెస్టు, రుజువుల సేకరణ, కోర్టులో కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సూదీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు,నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, అక్రమంగా పిడిఎస్ రైస్, ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహారంచాలని దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్



ముమ్మరం చేయాలని ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయ స్ఫూర్తి వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాల్సి వుంటుందని అలాగే తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీ షీట్ల తెరవాలని రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో వుంచుకోని స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి తగు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహపూర్వకంగా వుండాలని భాధ్యయుతంగా విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్తో పాటు, ఏసిపిలు జితేందర్ రెడ్డి, మధుసూధన్, దేవేందర్ రెడ్డి, కిషోర్ కుమార్, పార్థసారధి, విజయ్కుమార్, తిరుపతి, భీంశర్మ, సైదులుతో పాటు ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



## రైతుల అనుమతి లేకుండా బలవంతపు భూసేకరణ సిగ్గుచేటు

- 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలి
- డిమాండ్ చేసిన జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

**హనుమకొండ/ ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి గ్రామంలో హైదరాబాదు పబ్లిక్ స్కూల్ యాజమాన్యం అమాయక దళిత రైతులను మోసం చేసి, 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ బలవంతంగా భూములు సేకరిస్తున్నట్లు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్, పుట్టరవి, రడపాక పరంజ్యోతి పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ, "భూములకు భూమి ఇవ్వకుండా, మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం చెల్లించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అండదండలతో అధికారులు దళిత రైతులను దోపిడీ చేశారని" ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం, ఎల్కుర్తి గ్రామం నుంచి దళిత రైతులతో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకి వినతిపత్రం సమర్పించారు. వారు ఈ సందర్భంగా "గత ప్రభుత్వం దళిత రైతుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించింది, భూములపై అనుమతి లేకుండా సేకరణ జరిపింది, ఇది పూర్తిగా అంగీకరించదగినది కాదు" అని పేర్కొన్నారు.ఈ భూసేకరణ చట్టం ప్రకారం, "ప్రభుత్వం మూడు సంవత్సరాల్లో భూములు స్వాధీనం చేసుకోకపోతే, తిరిగి భూములు రైతులకు ఇవ్వాలని" వారు డిమాండ్ చేశారు."హైదరాబాదు పబ్లిక్ స్కూల్ యాజమాన్యం భూములను బలవంతంగా గుంజుకుంటూ, భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘించింది" అని వారు ఆరోపించారు.వారు రాష్ట్ర రెవెన్యూ మంత్రి, జిల్లా కలెక్టర్, నియోజకవర్గ ఎమ్మెల్యే నుండి వెంటనే స్పందించి, ఎల్కుర్తి దళిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. "హైదరాబాదు పబ్లిక్ స్కూల్ భూముల కోసం బలవంతంగా భూములు సేకరిస్తున్న దళిత కుటుంబాల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి. భూ బాధితులకు 1000 గజాల స్థలం, స్కూల్ లో ఉద్యోగం.మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదాసి అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ఆలస్యం చేస్తే సహించేది లేదు

- మంత్రి దనసరి అనసూయ సీతక్క

**కొత్తగూడ,తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం కోట్లు ఖర్చు చేసి పనులను మంజూరు చేస్తే, గుత్తేదారులు పనులు ప్రారంభించకుండా ఆలస్యం చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక రైతు వేదికలో జరిగిన అధికారులతో సమీక్ష సమావేశంలో మంత్రి, అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. "ఏ సమయంలోనైనా నిర్లక్ష్యం లేకుండా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులను ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలి. గ్రామాలలోని ప్రజల సమస్యలు తీర్చడానికి ఏసీ గదుల్లో కూర్చొని ఉండకుండా, గ్రామాల్లో సందర్శించి వారికి అందిస్తున్న సేవలను పర్యవేక్షించండి" అని మంత్రి చెప్పారు.వైద్య రంగంలో రెండు మండలాలకు సంబంధించిన ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని, పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన ఆహారం అందించాలని అన్నారు. అలాగే, ఐటిడిఎ నిధుల ద్వారా లైబ్రరీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు రూపొందించి పంపాలని అధికారులకు సూచించారు.ఇరిగేషన్ శాఖ అధికారులను చెక్ డ్యాములు, చెరువుల పనుల ఎస్టిమేషన్లను త్వరగా ఇవ్వాలని, పర్యవేక్షణను బలోపేతం చేయాలని ఆదేశించారు.అనంతరం, ఆయిల్ పామ్ సాగు, రాయితీ, ఆయిల్ పామ్ గెల్లల ధరలపై వివరణ ఇచ్చే కరపత్రం విడుదల చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై దయచేసి స్పందించండిగిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యులరైజేషన్ కల్పించాలి మరియు 2024 డిస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయుల కుటుంబాలకు సహాయం అందించాలనే వినతి పత్రం, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ తరపున మంత్రి దనసరి అనసూయ సీతక్కకు సమర్పించారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాసం వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గుగులోత్ శంకర్ నాయక్, మరియు ఇతర నాయకులు ఈ వినతిని సమర్పించారు. 2024 డిస్సీ ద్వారా నియమితమైన ఉపాధ్యాయుడు సంద్ర ఉపెందర్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం కూడా వారు ప్రస్తావించారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. మధుసూదన రాజు, డి.ఎస్.పి. తిరుపతి రావు, పంచాయతీ రాజ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.







## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**వనపర్తి జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి గ్రామంలో బాధితులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను టిఎంఆర్ నాయకులు అందజేయడం జరిగింది. గొల్ల బుచ్చన్న కి 5000/వేలు, ఎండి మణను కు 6000/ రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గొల్ల బుచ్చన్న కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, సింగల్ విండో డైరెక్టర్ నరేష్ కుమార్, మాజీ జడ్.పి.హెచ్.ఎస్ చైర్మన్ టైలర్ రవి , పల్లె సత్య నారాయణ, నందిమల్ల కురుమన్న, టిఎంఆర్ నాయకులు ఎస్ రాఘవేంద్ర, గట్టు రాజశేఖర్, నీలం రవి, బోయ స్వామి, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది చెక్కును అందుకున్న వారు మన ఎమ్మెల్యే మేఘ రెడ్డి కి మరియు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



## స్టేట్ లెవల్ బాక్సింగ్ విజేతలను సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఇటీవల ఎస్జిఎఫ్ఐ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో విజేతలైన హసన్పర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సత్కరించారు.

గోల్డ్ మరియు బ్రాంజ్ మెడల్ విజేతలు చెంగల లక్ష్మణ్: 10వ తరగతి విద్యార్థి, గోల్డ్ మెడల్ విజేత, డిసెంబర్లో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు U17 విభాగంలో ఎంపిక.జన్ను నిషాంత్ బ్రాంజ్ మెడల్ విజేత. విద్యార్థులను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు వారికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల అవసరాలను తీర్చడానికి తన పూర్తిస్థాయి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

**ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు ప్రణాళికలు**

హసన్పర్తి మండల పరిధిలో క్రీడాకారుల అవసరాల కోసం ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్టేడియం నిర్మాణానికి ఇప్పటికే స్థల సేకరణ పూర్తి అయినట్లు ప్రకటించారు. తన వ్యక్తిగత నిధుల నుంచి క్రీడాపరికరాలు అందించేందుకు సిద్ధమని చెప్పారు.

**క్రీడా కోచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి ప్రశంసలు**

విద్యార్థులను ఈ స్థాయికి తీసుకువచ్చిన కోచ్ పార్థసారథి (పి.డి) మరియు ప్రిన్సిపాల్ రమాదేవిలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, బాక్సింగ్ అసోసియేషన్ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు సుభాస్ రెడ్డి, నాయకులు నర్సింహులు, వెంకటస్వామి, శ్రీనివాస్, నరేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





## పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరయ్యారు. రామన్నపేటలోని మామిడితోటలో జరిగిన విశ్వబ్రాహ్మణ కులస్తుల వనసమారధానలో పాల్గొన్నారు. ఖమ్మం నగరం ఖనాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ ను ప్రారంభించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని కిమ్స్ ఆసుపత్రిలో లో చికిత్స పొందుతున్న కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బొక్క ఇంద్రసేనా రెడ్డి ని పరామర్శించారు.



# మూసీ నది ప్రక్షాళనకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం

**తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ముందుకు రావడం పట్ల ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ దేశ రాయబారి రువెన్ అజర్‌కు శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఎంతో ఆసక్తి కనబర్చడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణాకు సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు. రక్షణ రంగం, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరిశోధనలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాటునందించాలని మంత్రి చేసిన అభ్యర్థనకు రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు.



200 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ అత్యాధునిక శిక్షణలో మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికలో తమకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని.. ఇజ్రాయెల్ దేశం ఏ ఫ్యాక్టరీ పెట్టడానికి ముందుకొచ్చినా స్కిల్ కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అధునాతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే ఇక్కడి నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని మంత్రి సూచించారు. రక్షణ రంగం, ఏరో స్పేస్‌లో స్టార్టప్ సంస్థలకు టెక్నాలజీ సమకూర్చి ముందుకు నడపాలని శ్రీధర్ బాబు కోరారు. మౌలిక వసతుల నిర్మాణంలో రెండు దేశాలు సహకరించుకోవాలన్న ఇజ్రాయెల్ రాయబారి ప్రపోజల్‌కు ఆయన ఆమోదం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులు తమ దేశాన్ని సందర్శించాలని రాయబారి రువెన్ ఆహ్వానం పలికారు.

తెలంగాణతో వ్యాపార సంబంధాలు మెరుగుపర్చుకునేందుకు ఆసక్తితో ఉన్నామని తుర్కియె దేశపు రాయబారి ఫిరట్ సునెల్ వెల్లడించారు. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో భేటీ అయిన ఆయన పరస్పర సహకారంపై చర్చించారు. తుర్కియె తెలంగాణాల మధ్య చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు ఎంతో కాలంగా కొనసాగుతున్నాయని శ్రీధర్ బాబు అన్నారు. వ్యవసాయం, ఫార్మా, లైఫ్ సైన్సెస్, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులకు అనుకూల వాతారణం ఉందని ఆయన తెలిపారు. తుర్కియె పారిశ్రామిక ప్రతినిధుల బృందాన్ని పంపిస్తే వారు ఇక్కడి అనుకూల వాతావరణాన్ని పరిశీలించే అవకాశం ఉంటుందన్న అభ్యర్థనకు రాయబారి ఫిరట్ సునెల్ సుముఖత వ్యక్తం చేసారు. భేటీలో తుర్కియె కాన్సుల్ జనరల్ ఓర్హాన్ యమన్ ఓకన్ కూడా పాల్గొన్నారు.



# 'పిల్లలకు బిర్యానీలు, చిరుతిళ్లు తీసుకురావద్దు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా గురుకుల, సంక్షేమ శాఖ హాస్టళ్లల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో ఇలాంటి ఘటనలు జరగకుండా సంక్షేమ శాఖలు, గురుకుల సొసైటీలు అప్రమత్తమయ్యాయి. బయట నుంచి తీసుకువచ్చిన ఆహారాన్ని వసతి గృహాల్లో, విద్యాలయాలు అనుమతించడం లేదని, ఈ నిషేధాన్ని మరింత కఠినంగా అమలు చేయాలని గురుకులాల ప్రిన్సిపాళ్లకు, వార్డెన్లకు ఆదేశాలు జారీ చేశాయి. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనల నేపథ్యంలో సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల సంక్షేమ అధికారులు, గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్తలు, ప్రిన్సిపాళ్లతో సొసైటీలు సమీక్ష నిర్వహిస్తున్నాయి.

పిల్లల కోసం తల్లిదండ్రులు బిర్యానీ, చిరుతిళ్లు తీసుకువస్తే ఎట్టి పరిస్థితిలోనూ వాటిని అనుమతించవద్దని సొసైటీలు సూచించాయి. ఉదయం వండిన అన్నం మధ్యాహ్నం.. మధ్యాహ్నం వండిన ఆహారాన్ని సాయంత్రానికి వడ్డించినట్లు వెల్లడైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాయి. విద్యార్థులకు వేడివేడిగా ఉండే టిఫిన్, భోజనమే అందించాలని తెలిపాయి. వడ్డించేందుకు రెండు నుంచి మూడు గంటల ముందే వంట చేయాలని వివరించాయి. రాత్రికి 6 నుంచి 7 గంటల మధ్య వేడి ఆహారం వడ్డించి పూర్తి చేయాలని సూచించాయి.

**ఇతర సూచనలు ఇవే**

రోజు లేదా రెండురోజులకోసారైనా వసతి గృహాల ప్రత్యేక అధికారులు గురకులాలు, వసతిగృహాల్లో ఆహార వస్తువుల నిల్వ, వంటపై తనిఖీ చేయాలి. గురకులాల్లో, వసతిగృహాల్లో విద్యార్థుల మెస్ కమిటీలు ఏర్పాటు చేసి వాటి ఆధ్వర్యంలోనే మెనూ నిర్ణయించాలి.

**విద్యార్థులు ఏమైన ఫిర్యాదు చేయడానికి తప్పనిసరిగా ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు చేయాలి. పిల్లల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలి.**

**ఆహారం నిల్వలకు అవసరమైన సామగ్రి, డబ్బాలు లేకపోతే వెంటనే ప్రతిపాదనలు పంపించాలి.**

**గుత్తేదారుల నుంచి వచ్చిన పప్పుదినుసులపై ఐఎస్ఐ మార్కును పరిశీలించాలి. అంతేకాకుండా సరకులు నిల్వ చేసే గదిలో ఎలాంటి ఫంగస్, పురుగులు, ఎలుకలు రాకుండా చూసుకోవాలి. పౌరసరఫరాల శాఖ నుంచి అందిన బియ్యాన్ని సైతం పరిశీలించాలి.**

**వంట చేసే మనుషులు నిపుణులై ఉండాలి. వంట చేసేటప్పుడు వంట సిబ్బంది క్యాప్, ఆప్రాన్ ధరించాలి.**

**టైం టేబుల్ ప్రకారం భోజనం వడ్డించాలి. విద్యార్థులతో కలిసే అక్కడి ప్రిన్సిపల్, వార్డెన్ భోజనం చేయాలి.**

# లగచర్ల ఘటనలో పట్నం నరేందర్ రెడ్డికి బిగ్ రిలీఫ్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**



లగచర్ల దాడి ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిపై నమోదైన మూడు కేసులలో రెండు కేసులను హైకోర్టు కొట్టివేసింది. బోంరాస్ పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో రెండింటిని కొట్టివేస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

లగచర్లలో ఈ నెల అధికారులపై జరిగిన దాడిలో బోంరాస్‌పేట పోలీసులు కేసులు నమోదు చేశారు. మొదట ఒక కేసు నమోదు చేసిన అధికారులు.. అనుబంధంగా మరో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఈ మూడు కేసుల్లోనూ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని నిందితుడిగా చేర్చారు. పోలీసులు మూడు కేసులు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ పట్నం నరేందర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ నిర్వహించారు.

ఒకే ఘటనలో వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయొద్దని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని పిటీషనర్ తరఫు న్యాయవాది రమణ కోర్టుకు తెలిపారు. ఈ మేరకు తీర్పు కాపీలను చదివి వినిపించారు. ఇదే హైకోర్టు సైతం తీర్పు ఇచ్చిందని వాదించారు. నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా మరో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాల్సి వచ్చిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు ముగియడంతో గత వారం తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఈ రోజు ఉత్తర్వులు వెలువరించింది. హైకోర్టు తీర్పుతో పట్నం నరేందర్ రెడ్డికి ఊరట లభించింది.

లగచర్ల ఘటనలో పోలీసులు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్టు చేసిన విషయం అందరికీ తెలిసిందే. పోలీసుల రిమాండ్ రిపోర్టును పరిగణలోకి తీసుకున్న కొడంగల్ కోర్టు.. నిబంధనలకు విరుద్ధంగా రిమాండ్ విధించిందని.. ఆ ఉత్తర్వులను కొట్టేయాలని పట్నం నరేందర్ హైకోర్టులో పిటిషన్ వేశారు. అయితే నరేందర్ రెడ్డి అరెస్టును హైకోర్టు మాత్రం తప్పుపట్టింది. మాజీ ఎమ్మెల్యేను ఓ ఉగ్రవాదిలా అరెస్టు చేయాల్సిన అవసరం ఏం వచ్చిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. దాడికి గురైన వారికి తగిన గాయాలేమో.. స్వల్పంగా ఉన్నట్లు వైద్యులు నివేదిక ఇచ్చారని, కానీ పోలీసులు మాత్రం గాయాలు తీవ్రంగా ఉన్నాయని రిపోర్టులో పేర్కొన్నారని హైకోర్టు తప్పుపట్టింది.



# హైదరాబాద్ తాగునీటికి మూడు ప్రత్యామ్నాయాలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్ మహానగర తాగునీటి అవసరాలతో పాటు మూసీ పునరుజ్జీవంలో భాగంగా హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు గోదావరి నీటిని మళ్లించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ మూడు ప్రత్యామ్నాయాలపై పనులు మొదలు పెట్టింది. గోదావరిలో నీటి లభ్యత తక్కువగా ఉన్న సమయంలో కూడా ఎలాంటి సమస్య లేకుండా తాగనీరు సరఫరా చేయగలగడం, భూసేకరణ తక్కువగా ఉండటం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటుంది.

కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్, సంగారెడ్డి కాలువ నుంచి రావల్‌కోల్ వద్ద నీటిని మళ్లించే ప్రతిపాదనలపై అధ్యయనం చేసి తుది నిర్ణయం తీసుకోనుంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వద్ద ఈ అంశంపై పురపాలక, నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశం జరిగింది. మూడు ప్రతిపాదనలను పరిశీలించి వాటిలో ఏది మెరుగైంది తదితర అంశాలపై అధ్యయనం చేసి తుది నిర్ణయానికి రావాలని సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో రెండు శాఖలు సంయుక్తంగా పని చేస్తున్నాయి. గోదావరి నుంచి హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 30 టీఎంసీల కేటాయింపుగా ఉండగా, మొదటి దశలో ఎల్లంపల్లి నుంచి పది టీఎంసీలు నీటిని తీసుకుంటున్నారు. రెండో దశ కింద హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 10 టీఎంసీలు, మూసీ పునరుజ్జీవం కోసం 5 టీఎంసీలు కలిపి 15 టీఎంసీలు తీసుకోవాలని తెలిపారు. తాజాగా 20 టీఎంసీలను మళ్లించాలని యోచిస్తున్నారు.

తాగునీటికి మాత్రమే ఉపయోగపడుతుంది : కొండపోచమ్మసాగర్ నుంచి నీటిని తీసుకుంటే మల్లన్నసాగర్ నుంచి తీసుకొనే దానికి సంవత్సరాని అయ్యే నిర్వహణ ఖర్చు కన్నా రూ.50 కోట్లు ఎక్కువ అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మల్లన్నసాగర్ సామర్థ్యం ఎక్కువ కావడం, డెడ్ స్టోరేజీలోనే ఐదు టీఎంసీలు అందుబాటులో ఉండటం, ఈ నీటిని తాగునీటికి మాత్రమే వినియోగించడానికి వీలవుతుంది అందుకు ఏడాది పొడవునా ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు భావిస్తున్నారు. అయితే మూడు ప్రతిపాదనలను బేరీజు వేసి నిర్ణయానికి రానున్నట్లు సంబంధిత వర్గాల నుంచి సమాచారం.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా 15 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన కొండపోచమ్మసాగర్ నుంచి పది టీఎంసీలను హైదరాబాద్ తాగునీటి అవసరాలను మళ్లించేందుకు 2017 అక్టోబరు 24న అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేశవాపురం వద్ద పది టీఎంసీల నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించడం, కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురానికి ఐదు టీఎంసీలు, నేరుగా ఘనపూర్ వద్ద మరో ఐదు టీఎంసీలు మళ్లించడం, రెండు నీటి శుద్ధీకరణ ప్లాంట్లు ఏర్పాటు చేయడం దీని ప్రధాన లక్ష్యం. భూసేకరణ ముఖ్యం : ఈ పని విలువను 4,777.59 కోట్ల రూపాయలుగా అంచనా వేయగా, ఈ పనిని హైబ్రిడ్ యాన్యుటీ పద్ధతిలో చేపట్టాలని నిర్ణయించింది. దీని ప్రకారం పదేళ్లలో చెల్లించాల్సిన మొత్తం 7,212.78 కోట్ల రూపాయలుగా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందులో అంచనా ఖర్చులో 20 శాతం, భూసేకరణ వ్యయం కలిపి ప్రభుత్వ వాటా రూ.1,260.67 కోట్లు అవ్వగా, నిర్మాణం చేపట్టే సంస్థ మిగిలిన 80 శాతం కింద రూ.3,516.92 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. టెండర్లలో అంచనాపై 3.45 శాతం ఎక్కువ కోట్ చేసి ఎల్ 1గా నిలిచిన ఎంఇఐఎల్కు ఈ నిర్వహణ పనిని అప్పగిస్తూ 2018 ఫిబ్రవరిలో ఉత్తర్వులు జారీ చేసింది. 2019 జులై 8న అప్పటి సీఎం వద్ద జరిగిన సమావేశంలో భూసేకరణ సమస్యను పరిగణనలోకి తీసుకొని 5 టీఎంసీల సామర్థ్యంతో కేశవాపురం రిజర్వాయర్ నిర్మించాలని, ప్రభుత్వ, అటవీ భూమిలో 5.04 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్‌ను రూ.3,363.37 కోట్లతో నిర్మించడంతోపాటు కొండపోచమ్మ నుంచి ఘనపూర్‌కు పది టీఎంసీల మళ్లింపు పనిని ఎం.ఇ.ఐ.ఎల్‌కు కట్టబెట్టింది.

**హైదరాబాద్ తాగునీటి సరఫరాకు ఆటంకం లేదు - సుంకిశాల ప్రాజెక్ట్ ఘటనపై జలమండలి -**

ఈ పనిని అప్పటికే చేస్తున్న సంస్థకు అప్పగించడానికి నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. అయితే భూసేకరణ సమస్య వల్ల రిజర్వాయర్ నిర్మాణం, ఇతర పనులు మొదలు పెట్టలేదు. అందువల్ల తాజా ఎస్సెసార్ ప్రకారం 1,050 కోట్ల రూపాయలు అదనంగా చెల్లించాలని నిర్మాణ సంస్థ తెలపడంతో ప్రస్తుత గవర్నమెంట్ ఈ ఒప్పందాన్ని రద్దు చేసింది. ఈ పని చేపట్టాలంటే 1,615 ఎకరాల భూమిని సేకరించాల్సిన అవసరం ఉంది. ఈ పథకం ఘనపూర్ వరకే ఉన్నందువల్ల మూసీ పునరుజ్జీవంలో భాగంగా ఉస్మాన్‌సాగర్, హిమయత్‌సాగర్‌లకు మళ్లించడానికి అయ్యే ఖర్చు అదనపు భారం.

కొండపోచమ్మసాగర్ నుంచి 5 దశల్లో ఎత్తిపోతల ఉందని, నిర్వహణ ఖర్చు ఎక్కువగా ఉంటుందని నీటిపారుదల శాఖ ఎత్తిపోతల సలహాదారు తెలిపినట్లు సమాచారం. తాజాగా దీన్ని రూ.5,869.22 కోట్లుగా అంచనా వేశారు. దీంతో పాటు ఘనపూర్ నుంచి ఉస్మాన్‌సాగర్‌కు, ఉస్మాన్‌సాగర్ నుంచి హిమాయత్‌సాగర్‌కు పైపులైన్ వేసి నీటిని మళ్లించాల్సి అవసరం ఉంటుంది. అయితే గతంలో ఇచ్చినట్లుగా యాన్యుటీ పద్ధతిని పక్కనపెట్టి రెగ్యులర్ టెండర్ ప్రకారం అప్పగించినా 5,495 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు సమాచారం.

నిర్వహణ వ్యయం తగ్గుతుంది : మల్లన్నసాగర్ సామర్థ్యం 50 టీఎంసీలు కావడంతో పాటు డెడ్ స్టోరేజీ నుంచి కూడా తాగునీటి అవసరాలకు తీసుకొనే వెసులుబాటు ఉంది. దీంతో సంవత్సరం పొడవునా ఎలాంటి సమస్య ఉండదని నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి. ఇందులో రెండు దశల్లో ఎత్తిపోతలు ఉన్నందువల్ల కొండపోచమ్మసాగర్ కంటే ఏడాది నిర్వహణ వ్యయం రూ.50 కోట్ల వరకు తగ్గుతుందని అధికారులు అంచనా వేశారు.

సంగారెడ్డి కాలువ 27వ కి.మీ వద్ద నుంచి 15 టీఎంసీల నీటిని మళ్లించడం, రావల్‌కోల్ వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించడం, ఇక్కడి నుంచి ఘన్‌పూర్‌కు, తర్వాత హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు మళ్లించే ప్రతిపాదనను కూడా తాజాగా నీటిపారుదల, పురపాలక శాఖలు పరిశీలించాయి. ఇటీవల సీఎంతో జరిగిన సమావేశంలో ఈఎన్సీ అనిల్ కుమార్ ఈ ప్రతిపాదన చేసినట్లు సమాచారం. ఈ పనికి సుమారు రూ.5వేల కోట్ల వ్యయం అయ్యే అవకాశముంది. అయితే తూముల, సంగారెడ్డి కాలువ నిర్వహణ సమస్యగా మారే అవకాశం ఉండటంతో పాటు తీసుకొన్న నీటిలో 40 శాతానికి మించి తాగునీటికి మళ్లించడం కష్టమని అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మూడింటిపై మరింత లోతుగా కసరత్తు చేసి నిర్మాణ ఖర్చులో కొంత తేడా ఉన్నా, తాగునీటికి నూరు శాతం ఇబ్బంది లేని పథకం వైపు మొగ్గు చూపాలన్న ఆలోచనతో నీటిపారుదల, పురపాలక శాఖలు ఉన్నట్లు తెలుస్తోంది.





# పోస్టాఫీసులకు పోటెత్తుతున్న మహిళలు

**కర్నూలు, తెలంగాణ ముచ్చట్లు**

బ్యాంకుల్లో ఇప్పటివరకూ పొదుపు ఖాతాలు (సేవింగ్ అకౌంట్స్) లేని వారు, ఉన్నా ఆధార్ అనుసంధానం చేయక ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకోలేకపోతున్న వారు సమీప తపాలా కార్యాలయాల్లో ఖాతాలు తెరవాలన్న కొంతమంది అధికారుల మౌఖిక ఆదేశాలతో మహిళలు పెద్ద సంఖ్యలో పోస్టాఫీసులకు పోటెత్తారు. ఇప్పటికే పోస్టాఫీసుల్లో ఖాతాలుంటే జాతీయ చెల్లింపుల సంస్థ (నేషనల్ పేమేంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా)తో అనుసంధానం చేసుకోవాలన్న సూచనతోనూ కార్యాలయాలకు వెళుతున్నారు. ఈ విషయంలో కొందరు చేస్తున్న దుష్ప్రచారం కారణంగా ఇప్పటికే బ్యాంకుల్లో ఖాతాలున్న వారు కూడా మళ్లీ కొత్తగా ఖాతాలు తెరిచేందుకు ఆసక్తి చూపించడం గమనార్హం.

**కర్నూలు నగర తపాలా కార్యాలయం వద్ద కిక్కిరిసిన జనం**

మౌఖిక ఆదేశాలతో వ్యాపించిన దుష్ప్రచారం :గురువారం (నవంబర్ 28) ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలోని ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట మహిళలు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. రాయసీమలోని కర్నూలు జిల్లాలోనూ ఇదే పరిస్థితి. రూ.200 చెల్లించి ఖాతా తెరిచేందుకు పిల్లా పాపలతో సహా వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే నిరీక్షించారు. ఇప్పటికే బ్యాంకుల్లో ఖాతాలు ఉండీ, సంక్షేమ పథకాల కింద సాయం అందుకుంటున్న వారు మళ్లీ కొత్తగా పోస్టాఫీసుల్లో అకౌంటు తెరవాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. వాస్తవంగా పోస్టాఫీసుల్లో ఖాతాలు తెరవాల్సిన వారు రాష్ట్రవ్యాప్తంగా కేవలం లక్ష మంది మాత్రమే ఉంటారని అంచనా. చాలా మంది ఒకేసారి పోస్టు ఆఫీసుల వద్ద బారులు తీరడంతో గందరగోళం ఏర్పడింది. రూ.599కే పది లక్షల బీమా : ఏడాదికి ఒకసారి అతి తక్కువ ప్రీమియంతో పోస్టల్ డిపార్ట్‌మెంట్ అమలు చేస్తున్న బీమా పథకం ప్రజలకు వరంగా మారింది. అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ మొత్తం బీమా పొందేందుకు అవకాశం ఈ పథకం ద్వారా వినియోగదారులు పొందవచ్చు. 18 నుంచి 65 ఏళ్ల వయస్సు గల వారు ఈ పథకంలో రూ. 599తో ప్రీమియం చెల్లిస్తే ప్రమాదం సంభవించినపుడు బీమాను పొందవచ్చు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పోస్టు ఆఫీసులలో ఈ సదుపాయం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.



# బలహీనపడిన తీవ్ర వాయుగుండం ఆ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు!

**ఏపీ, తెలంగాణ ముచ్చట్లు:**

ఏపీకి తుపాను ముప్పు తప్పింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రతికూల పరిస్థితులలో తుపానుగా రూపాంతరం చెందలేదని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఇది గురువారం సాయంత్రానికి శ్రీలంకలోని ట్రింకోమలీకి 200 కి.మీ దూరంలోనూ, నాగపట్టణానికి 340 కి.మీ, పుదుచ్చేరికి 410 కి.మీ., చెన్నైకి 470 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపింది. ఇవాళ ఉదయం వరకు తీవ్ర వాయుగుండంగా సాగింది. ఇప్పుడు వాయుగుండంగా బలహీన పడిందని భారత వాతావరణ శాఖ చెప్పింది. వాయవ్య దిశగా కదులుతూ శనివారం ఉదయానికల్లా కరైకల్ (పుదుచ్చేరి), మహాబలిపురం(తమిళనాడు) మధ్యలో తీరం దాటవచ్చని అంచనా వేసింది.

ఈ వాయుగుండం ప్రభావంతో శుక్ర, శనివారాల్లో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వివరించింది. దీని ప్రభావంతో నెల్లూరు జిల్లాలో ఆకస్మిక వరదలు రావొచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

తుపాను స్థితిని తెలుసుకోవడానికి ఇస్రో ఉపగ్రహాలు : మరోపక్క బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నిరంతరం ఏపీ రాష్ట్ర ప్రభుత్వానికి సంకేతాలను అందిస్తోంది. భారత్‌కు చెందిన ఇన్సాట్ 3డీఆర్, ఈవోఎస్ 06 ఉపగ్రహాల ద్వారా ఎప్పటికప్పుడు ఫంగన్ తుపాను స్థితిని రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్రో అందిస్తోంది. దీంతో విపత్తుల కట్టడికి ముందు చర్యలు తీసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఉపగ్రహాలు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఇస్రో..



ఏపీ ప్రభుత్వాన్ని ఆలర్ట్ చేయగా వారు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

గురువారం తీవ్ర వాయుగుండం : గురువారం నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం స్థిరంగా సాగింది. అప్పుడు ట్రింకోమలీకి 100 కి.మీ. దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే నాగపట్నానికి 320 కి.మీ., పుదుచ్చేరికి 410 కి.మీ దూరంలో తీవ్రవాయుగుండం సాగుతుందని పేర్కొంది. మరికొద్ది గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి తుపానుగా మారే అవకాశం ఉందని కూడా ఐఎండీ వెల్లడించింది. కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు తుపాను ముప్పు తొలగినట్లు.. ఈ ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది




# రితేశ్వరి ఆత్మహత్య కేసును కొట్టేసిన గుంటూరు జిల్లా కోర్టు

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:**

వరంగల్ జిల్లాకు చెందిన రితేశ్వరి ఆత్మహత్య కేసును గుంటూరు జిల్లా కోర్టు కొట్టివేసింది. ర్యాగింగ్, వేధింపుల ఆరోపణలతో 2015లో రితేశ్వరి ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసులో న్యాయం కోసం ఆమె తల్లిదండ్రులు తొమ్మిదేళ్లుగా పోరాడుతున్నారు. రితేశ్వరి తల్లిదండ్రులు ప్రస్తుతం రాజమహేంద్రవరంలో ఉంటున్నారు. నాగార్జున యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ విద్యార్థిని రితేశ్వరి ఆత్మహత్య కేసులో కోర్టు ఈ రోజు తీర్పును వెలువరించింది. ప్రాసిక్యూషన్ నేరం నిరూపించలేకపోయిందని చెబుతూ కోర్టు కేసును కొట్టివేసింది. ర్యాగింగ్, వేధింపుల కారణంగా 2015లో రితేశ్వరి ఆత్మహత్య చేసుకుంది. తాను ర్యాగింగ్ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె సూసైడ్ నోట్ రాసింది. పెదకాకాని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. గుంటూరు కోర్టులో ఈ కేసు తొమ్మిదేళ్ల పాటు విచారణ జరిగింది. ఈరోజు కోర్టు తీర్పు వెలువరించింది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# ముంచుకొస్తున్న పెంగల్ తుపాన్..

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**



నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఆదివారం మధ్యాహ్నం తమిళనాడులోని కారైకాల్ వద్ద తీరం దాటుతుందని అమరావతి ఐఎండీ ప్రకటించింది. ఈ వాయుగుండం గత 6 గంటల్లో గంటకు 8 కిలోమీటర్ల స్పీడ్‌తో ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ శుక్రవారం అదే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ అధికారి కర్ణసాగర్ తెలిపారు. ఇది శ్రీలంకలోని ట్రింకోమలీకి ఉత్తర ఈశాన్యదిశగా 270, నాగపట్టణానికి తూర్పుగా 300, పుదుచ్చేరికి తూర్పు ఆగ్నేయంగా 340, చెన్నైకి ఆగ్నేయంగా 380 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు.

వాయువ్య దిశగా కదిలి, బలపడి రానున్న 6 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఆ తర్వాత ఇది వాయువ్య దిశగా కదిలి రేపు (నవంబర్ 30) మధ్యాహ్నం సమయంలో నార్త్ తమిళనాడుపుదుచ్చేరి దగ్గర, కారైకాల్ మహాబలిపురం తీరాల మధ్య, పుదుచ్చేరికి సమీపంలో తీరం దాటే అవకాశముందని పేర్కొన్నారు. తుపాను తీరం దాటే టైంలో గంటకు 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు భారీ వర్ష సూచనలు ఉన్నాయన్నారు. తుపానుకు 'పెంగల్'గా నామకరణం చేసిన విషయం తెలిసిందే. కృష్ణపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో 3వ నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేయగా, మిగిలిన అన్ని పోర్టుల్లో 1వ నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. కాగా మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని అధికారులు తెలిపారు.తుపాను స్థితిని తెలుసుకోవడానికి ఇస్రో శాటిలైట్స్ : మరోపక్క బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడన ద్రోణి ప్రభావంపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నిరంతరం ఏపీ సర్కార్‌కు నిరంతరం సంకేతాలను అందిస్తోంది. ఇండియాకు చెందిన ఇన్సాట్ 3డీఆర్, ఈవోఎస్ 06 శాటిలైట్ల ద్వారా ఎప్పటికప్పుడు పెంగల్ తుపాను స్థితిని రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్రో అందిస్తోంది. దీంతో విపత్తుల కట్టడికి ముందస్తు చర్యలు తీసుకోవడానికి ఎంతో దోహదపడుతుంది. ఉపగ్రహాలు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఇస్రో, ఏపీ గవర్నమెంట్‌ను అలర్ట్ చేయగా వారు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.



# జైలుకెళ్లిన వారు సీఎం అవుతారన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన కవిత!

- జైలుకెళ్లిన వారు సీఎం అవుతారంటే కవితకు అవకాశం ఉందన్న రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి పదవి కాంట్రవర్సీ వ్యాఖ్యల కోసం లేదన్న కవిత
- జైలు జీవితం చిన్న గ్యాప్.. వెనక్కి తగ్గేది లేదన్న కవిత

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

జైలుకెళ్లిన వారు సీఎం అవుతారంటే బీఆర్ఎస్ నుంచి కవితకు ఆ అవకాశం ఉందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం తెలిసిందే. "జైలుకెళ్లి వచ్చిన వారు సీఎం అవుతారనే ఆలోచనతో కేటీఆర్ పదేపదే జైలుకు వెళతానని చెబుతున్నారు... కానీ ఆ అవకాశం కవితకు ఉంది" అని సీఎం ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. దీనికి కవిత స్పందిస్తూ... కాంట్రవర్సీ కోసం మాట్లాడటం... ప్రజలను ఎంటర్‌టైన్ చేయడం ముఖ్యమంత్రి పని కాదని గుర్తించాలన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతోందని, కానీ రేవంత్ రెడ్డి ప్రతి ప్రసంగంలో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే వాటి గురించి మాత్రం ఆయన మాట్లాడటం లేదన్నారు. కాంట్రవర్సీ ప్రకటనల కంటే పరిపాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. బీఆర్ఎస్ పోరాటం వల్ల లగచర్ల పరిశ్రమను, ఇథనాల్ పరిశ్రమను రద్దు చేసుకున్నారని, అదానీ ఇచ్చిన రూ.100 కోట్లను వెనక్కి ఇచ్చారని... ఇలా తాము ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామన్నారు. ప్రభుత్వానికి ఏడాది అవకాశం ఇవ్వాలని కేసీఆర్ చెప్పడంతో తాము ఆగిపోయామని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడతూనే ఉంటామన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలన్నీ వెనక్కి తీసుకునేలా చేస్తామన్నారు. రాజకీయాల్లో తన జైలు జీవితం చిన్న గ్యాప్ మాత్రమేనని... అక్రమ కేసులు పెట్టినంత మాత్రాన వెనక్కి తగ్గేది లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమెను టీవీ9 ఛానల్ పలకరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ప్రతి అంశంపై నేతలు స్పందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రజల అవసరాలను బట్టి వివిధ అంశాలపై స్పందిస్తామన్నారు.

తనపై అక్రమంగా కుట్రపూరితంగా పెట్టిన కేసు అని, అది తన రాజకీయ జీవితంలో చీకటి రోజు అన్నారు. అది "జస్ట్ పాజ్ మాత్రమే" అన్నారు. ఇలాంటి కుట్రలను అధిగమిస్తామన్నారు. రాజకీయ కుటుంబం నుంచి, ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చామని కాబట్టి ప్రజా సమస్యలపై మాట్లాడుతూనే ఉంటామన్నారుబీసీ కులగణన గురించి మాట్లాడుతున్న తనను టార్గెట్ చేస్తున్నారంటే తనను చూసి అవతలి వారు భయపడుతున్నట్లే అన్నారు. మనకు రాజకీయాల కంటే ప్రజలు ముఖ్యమన్నారు. తాను మాట్లాడితే పది మందికి ఉపయోగపడుతుందంటే అందుకు సిద్ధమే అన్నారు. తెలంగాణలో ఇప్పుడు పది రోజులకో పసిబిడ్డ ప్రాణం కోల్పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అంశాలపై స్పందిస్తామన్నారు.



# మూసీ నది ప్రక్షాళనకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం

- మంత్రి శ్రీధర్‌బాబు

**తెలంగాణ ముచ్చట్లు,హైదరాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ముందుకు రావడం పట్ల ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ దేశ రాయబారి రువెన్ అజర్‌కు శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఎంతో ఆసక్తి కనబర్చడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణాకు సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు. రక్షణ రంగం, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరిశోధనలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాటునందించాలని మంత్రి చేసిన అభ్యర్థనకు రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు.

200 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ అత్యాధునిక శిక్షణలో మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికలో తమకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని.. ఇజ్రాయెల్ దేశం ఏ ఫ్యాక్టరీ పెట్టడానికి ముందుకొచ్చినా స్కిల్ కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అధునాతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే ఇక్కడి నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని మంత్రి సూచించారు. రక్షణ రంగం, ఏరో స్పేస్‌లో స్టార్టప్ సంస్థలకు టెక్నాలజీ సమకూర్చి ముందుకు నడపాలని శ్రీధర్ బాబు కోరారు. మౌలిక వసతుల నిర్మాణంలో రెండు దేశాలు సహకరించుకోవాలన్న ఇజ్రాయెల్ రాయబారి ప్రపోజల్‌కు ఆయన ఆమోదం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులు తమ దేశాన్ని సందర్శించాలని రాయబారి రువెన్ ఆహ్వానం పలికారు. తెలంగాణతో వ్యాపార సంబంధాలు మెరుగుపర్చుకునేందుకు ఆసక్తితో ఉన్నామని తుర్కియె దేశపు రాయబారి ఫిరట్ సునెల్ వెల్లడించారు. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో భేటీ ఆయిన ఆయన పరస్పర సహకారంపై చర్చించారు. తుర్కియె తెలంగాణాల మధ్య చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు ఎంతో కాలంగా కొనసాగుతున్నాయని శ్రీధర్ బాబు అన్నారు. వ్యవసాయం, ఫార్మా, లైఫ్ సైన్సెస్, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులకు అనుకూల వాతారణం ఉందని ఆయన తెలిపారు. తుర్కియె పారిశ్రామిక ప్రతినిధుల బృందాన్ని పంపిస్తే వారు ఇక్కడి అనుకూల వాతావరణాన్ని పరిశీలించే అవకాశం ఉంటుందన్న అభ్యర్థనకు రాయబారి ఫిరట్ సునెల్ సుముఖత వ్యక్తం చేసారు. భేటీలో తుర్కియె కాన్సుల్ జనరల్ ఓర్హాన్ యమన్ ఓకన్ కూడా పాల్గొన్నారు.

# సింగరేణి స్థలాన్ని స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం



**తెలంగాణ ముచ్చట్లు,గోదావరిఖని:**

గోదావరిఖని నడిబొడ్డున ఉన్న రూ.40కోట్ల విలువైన స్థలాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకున్నది. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రామగుండం తహసీల్దార్ కుమారస్వామి సింగరేణి ఎస్టేట్ అధికారి ఆర్ కుమారస్వామి నుంచి స్థలాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. ఇన్నాళ్లు లీజు హోల్డర్ల ఆధీనంలో ఉన్న ఈ స్థలాన్ని సింగరేణి పూర్తిగా స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి తిరిగి అప్పగించింది. మూతపడిన ఓల్డ్ అశోక థియేటర్ స్థలం ప్రభుత్వ స్థలమని, దానిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు వినియోగించాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. దీంతో సింగరేణి జనగామ శివారు సర్వే నెం.638లోని 34గుంటల స్థలాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగించేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ ఇటీవల లేఖ రాసింది. సింగరేణి లేఖను అనుసరించి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ రామగుండం తహసీల్దార్‌ను ఆదేశించారు.

**సింగరేణి అవసరాలకు స్థలాన్ని ఇచ్చిన ప్రభుత్వం**

1965ప్రాంతంలో సింగరేణి మైనింగ్, ఇతర అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ స్థలాలను సింగరేణికి చార్జిమెమో ద్వారా అప్పగించింది. జనగామ శివారు సర్వే నంబర్ 638 పూర్తిగా ప్రభుత్వ స్థలం. సింగరేణి స్వాధీనంలోని ఈ స్థలంలో కార్మికుల వినోద అవసరాలకు సినిమా థియేటర్ నిర్మిస్తామని ఎస్ రాజయ్య, అతని భాగస్వామ్యులు సింగరేణికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ అనుమతితో సింగరేణి లీజుకు ఇచ్చింది. 150/250మీటర్ల విస్తీర్ణంతో థియేటర్‌కు స్థలం కేటాయించారు. ఆ సమయంలో యాజ మాన్యం షరతులు కూడా పెట్టింది. అనంతర పరిణామాల్లో థియేటర్ యజమాని మరణించడం, ఆర్థిక వివరాలతో థియేటర్ మూతపడింది. థియేటర్‌కు కేటాయించిన స్థలంలో గదులు నిర్మించి వ్యాపారాలు చేశారు. 25ఏళ్లుగా థియేటర్ మూతపడే ఉంది. ఈ స్థలాన్ని తిరిగి తమకు అప్పగించాలని సింగరేణి లీజుదారులకు నోటీసులు ఇచ్చి ఎవిక్షన్ కూడా చేసింది. జిల్లా కోర్టుల్లో కూడా సింగరేణికి అనుకూలంగా తీర్పులు వచ్చా యి. ఇటీవల కాలంలో మూసివేసి ఉన్న థియేటర్‌తో ఇబ్బందులు ఎదురవుతున్నాయం టూ నిర్మాణాలను కూల్చివేశారు. సింగరేణి ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నది. ఇటీవల స్థలంపై ఉన్న కేసులో స్టే కూడా ఎత్తివేశారు. ఈ పరిస్థితుల్లో స్థలాన్ని తిరిగి రెవెన్యూ కు అప్పగిస్తూ సింగరేణి నిర్ణయం తీసుకున్నది. ఓల్డ్ అశోక థియేటర్ స్థలాన్ని సింగ రేణి ప్రభుత్వానికి తిరిగి అప్పగించడంతో రూ.40 కోట్ల స్థలం ప్రభుత్వ స్థలంగా మా రింది. ఇక ప్రజోపయోగాలకు సంబంధించి నిర్మాణాలు, ఇతర అవసరాలకు స్థలాన్ని కేటాయించే అవకాశం ఉంది. కాగా లీజుదారులుగా పేర్కొంటున్న వారి స్వాధీనంలో కొంత స్థలం ఉంది. దీనిపై కోర్టులో కేసు ఉందని వారు పేర్కొంటున్నారు.




# జగన్ కు ఆస్కార్ ఇవ్వాల్సిందే సీఎం అంటే మీరేగా.. షర్మిల సెటైర్లు..!

**తెలంగాణ ముచ్చట్లు, ఆంధ్రప్రదేశ్**

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సోలార్ విద్యుత్ కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో జగన్ సర్కార్ కుర్చుకున్న ఒప్పందం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. దీనికి కారణం ఈ ఒప్పందాల కోసం అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం అదానీ భారీగా ముడుపులు చెల్లించినట్లు అమెరికా కోర్టులో దాఖలైన అభియోగాలే. దీనిపై నిన్న ప్రెస్ మీట్ పెట్టిన జగన్.. ఇంత తక్కువ ధరకు విద్యుత్ వచ్చేలా ఒప్పందం చేసుకున్న తనకు సన్మానం చేసి అవార్డు ఇవ్వాల్సింది పోయి విమర్శిస్తారా అని ప్రశ్నించారు.

దీనిపై ఇవాళ పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఘాటుగా స్పందించారు. అదానీ దగ్గర గుజరాత్ ప్రభుత్వం యూనిట్ కు రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి అంటే రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా అని జగన్ ను షర్మిల ప్రశ్నించారు. అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకపోతే ఆగమేఘాల మీద ఒప్పందానికి ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా అని అడిగారు. ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. అదానీతో మీ ఒప్పందం రాష్ట్రంలోనే కాదు అంతర్జాతీయంగా చరిత్ర అని జగన్ ను ఉద్దేశించి షర్మిల వ్యాఖ్యానించారు. అదానీ కలవడం ఒక చరిత్ర అని, రూ.1750 కోట్లు నేరుగా సీఎంకే ముడుపులు ఇవ్వడం మరో చరిత్ర అని, ఎవడూ కొనేందుకు ముందుకు రాని విద్యుత్‌ను బంపర్ ఆఫర్‌గా ప్రకటించుకోవడం ఇంకో చరిత్ర, గంటల్లోనే క్యాబినెట్ పెట్టడం చరిత్ర, ప్రజాభిప్రాయం లేకుండా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చరిత్ర, అదానీ కోసం అన్ని టెండర్లు రద్దు చేయడం చరిత్ర, ఒక వ్యక్తి స్వప్రయోజనాల కోసం ఏపీ రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.1.67 లక్షల కోట్ల భారాన్ని మోపడం చరిత్ర, ప్రపంచం మొత్తం ఇప్పుడు తమరి అవినీతి గురించి మాట్లాడుకోవడం మీ గొప్ప చరిత్ర అని షర్మిల సెటైర్లు వేశారు

# షిండే వారసుడికి పట్టం..!



**తెలంగాణ ముచ్చట్లు ముంబయి:**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ఓటరు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మహాయుతి కూటమికి వారు పట్టం కట్టారు. ఎన్నికల ఫలితాలు వెలువడి వారం దాటినా.. నేటికి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే విషయంలో మాత్రం ఇంకా ఆ భాగస్వామ్య పక్షాల మధ్య ఏకాభిప్రాయం మాత్రం సాధించ లేదన్నది సుస్పష్టం. మరోవైపు మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ చేపడతారనే ఓ ప్రచారం సాగుతుంది. డిప్యూటీ సీఎంగా ఎన్సీపీ (అజిత్ పవార్) అధినేత అజిత్ పవార్ చేపట్టనున్నారని తెలుస్తుంది. కానీ శివసేన (షిండే) అధినేత, ఏకనాథ్ షిండే.. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టేందుకు సుతరాము ఇష్టపడడం లేదనే ఓ చర్చ సైతం సాగుతుంది. ఆ క్రమంలో డిప్యూటీ సీఎం పదవిని చేపట్టే వారి జాబితాలో కొత్తగా పలువురి పేర్లు వచ్చి చేరాయి. డిప్యూటీ సీఎం పదవి ఎవరు చేపట్టనున్నారనేది శివసేన (షిండే) అధినేత ఏక్ నాథ్ షిండే నిర్ణయిస్తారని ఆ పార్టీ నేత సంజయ్ షిర్సత్ వెల్లడించారు. ఆ క్రమంలో ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండే ఉన్నాడని తెలిపారు. అయితే అతడు ప్రస్తుతం లోక్‌సభ ఎంపీగా ఉన్నారన్నారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అతడిని కీలకంగా వ్యవహరించేలా చేసేందుకు షిండే భావిస్తున్నారన్నారు.

అదీకాక.. శివసేన (యూబీటీ) శాసన సభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే ఇటీవల ఎన్నుకున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ షిండేను అసెంబ్లీకి పంపి.. తన రాజకీయ వారసత్వాన్ని నిలుపుకొనే అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఇక జలగావ్ గ్రామీణ ఎమ్మెల్యే గులాబ్రావ్ పాటిల్ పేరు కూడా డిప్యూటీ సీఎం జాబితాలో ఉందన్నారు. ఇప్పటికే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో పోస్టరులు సైతం వెలిశాయని తెలిపారు.

అలాగే ఉదయ్ సమంత్, దాదా భూసేతోపాటు దీపక్ కేసర్కర్‌తోపాటు భరత్ గోగ్వాలే పేర్లు సైతం వినిపిస్తున్నాయి. వీరి పేర్లే ఎందుకంటే.. శివసేనలో తిరుగుబాటు సమయంలో ఏక్‌నాథ్ షిండే తరపున వీరు కీలక పాత్ర పోషించారని సమాచారం. షిండే డిప్యూటీ సీఎం పదవి చేపట్టకపోతే.. వీరిలో ఎవరో ఒకరిని ఎంపిక చేసే అవకాశముందని చర్చ సాగుతుంది. ఇక మహారాష్ట్ర రాజకీయాల్లో అశోక్ చవాన్, దేవేంద్ర ఫడ్నవీస్.. అటు సీఎంగా, డిప్యూటీ సీఎంగా పని చేసిన విషయం విధితమే. అజిత్ పవార్ అయితే దాదాపు 8 ఏళ్లు డిప్యూటీ సీఎంగా ఉన్నారు.



# హిందువుల రక్షణపై బంగ్లాదేశ్‌కు తేల్చేసిన భారత్

**తెలంగాణ ముచ్చట్లు, ఢిల్లీ:**

బంగ్లాదేశ్‌లో హిందువులతో పాటు ఇతర మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని జరుగుతోన్న దాడులపై భారత్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. మైనారిటీలందరికీ రక్షణ కల్పించాల్సిన బాధ్యత బంగ్లా తాత్కాలిక ప్రభుత్వానిదేని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువులతో సహా మైనారిటీలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లోక్‌సభలో ప్రసంగించారు.మాజీ ప్రధాని షేక్ హసీనా బహిష్కరణ తర్వాత ఆగస్టు 2024 నుంచి ఈ సంఘటనలు గణనీయంగా పెరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దుర్గాపూజ పండుగ సందర్భంగా ఆలయాలు, పూజా మండపాలపై కూడా దాడులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. జైశంకర్ ఈ పరిణామాలకు సంబంధించి భారత ప్రభుత్వ తీవ్రమైన ఆందోళనను నొక్కిచెప్పారు.

భారతదేశం తన ఆందోళనలను బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తెలియజేసిందని పేర్కొన్నారు. గందరగోళానికి ప్రతిస్పందనగా, జైశంకర్ బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీ సమూహాలతో సహా దాని పౌరులందరినీ రక్షించే బాధ్యతను నొక్కి చెప్పారు. ప్రతి బంగ్లాదేశ్ పౌరుడి భద్రత, స్వేచ్ఛ ప్రధానంగా తమ ప్రభుత్వానికి సంబంధించినదని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లోని ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్‌నెస్ (ఇస్కాన్) మాజీ పూజారి చిన్మోయ్ కృష్ణ దాస్ బ్రహ్మచారి బంగ్లాదేశ్ జాతీయ జెండాపై కాషాయ జెండాను ఉంచారనే ఆరోపణలపై దేశద్రోహ ఆరోపణలపై అరెస్టు చేశారు. ఈ క్రమంలో నెల కొన్న అశాంతి నేపథ్యంలో ఈ ప్రకటన చేశారు. దాస్ అరెస్టు బంగ్లాదేశ్‌లోనే కాకుండా భారత దేశంలోని రాజకీయ నాయకులలో కూడా విస్తృత నిరసనలు, ఖండనలకు దారితీసింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని పలువురు కోరారు. ఒక ముఖ్యమైన చర్యలో.. షేక్ హసీనా బంగ్లా నుంచి బహిష్కరించబడినప్పటికీ.. దాస్‌కు తన మద్దతునిచ్చారు. అతడ్ని అన్యాయంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తన నిష్క్రమణ నుంచి బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఆమె అన్నారు. ఢాకాలోని భారత హైకమిషన్.. అక్కడి పరిస్థితిని, ముఖ్యంగా బంగ్లాదేశ్‌లోని మైనారిటీల పరిస్థితికి సంబంధించి చురుకుగా పర్యవేక్షిస్తోంది. ఈ దౌత్య చర్యలు తన సరిహద్దులో హిందువులు, ఇతర మైనారిటీ వర్గాల శ్రేయస్సు కోసం భారతదేశం కొనసాగుతున్న ఆందోళనను ప్రతిబింబిస్తుంది. ఈ పరిణామాల మధ్య, ఇస్కాన్ కూడా దాస్‌కు తన వైఖరి, మద్దతును స్పష్టం చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసింది. ముగింపులో, బంగ్లాదేశ్‌లో మైనారిటీల పట్ల, ముఖ్యంగా హిందువుల పట్ల వ్యవహరించే పరిస్థితి భారత ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో లోక్‌సభలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చేసిన ప్రకటనలు.. బంగ్లాదేశ్ అధికారులతో ఈ సమస్యలను పరిష్కరించడంలో భారతదేశం చురుకైన వైఖరిని నొక్కి చెబుతున్నాయి. భారతదేశం, బంగ్లాదేశ్ రెండు దేశాల నాయకులతో సహా అంతర్జాతీయ సమాజం, మైనారిటీ హక్కుల పరిరక్షణకు, అశాంతి, హింసకు దారితీసిన సంఘర్షణలను తక్షణమే పరిష్కరించాలని పిలుపునిస్తూనే ఉంది.మరోవైపు, భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ బంగ్లాదేశ్‌లో హిందువుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. 'బంగ్లాదేశ్ లో తీవ్రవాద భావజాలంతో రెచ్చగొట్టే చర్యలు, హింసాత్మక ఘటనలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ముఖ్యంగా హిందువులతోపాటు ఇతర మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న దాడులు, బెదిరింపు ఘటనలపై బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఇప్పటికే మా ఆందోళన తెలియజేశాం. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉంది. మైనారిటీలందరికీ భద్రత కల్పించాల్సిన బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉంది' అని స్పష్టం చేశారు. ఇస్కాన్‌ను నిషేధించాలని చేస్తున్న వాదనలపై స్పందిస్తూ.. సామాజిక సేవలో ప్రపంచవ్యాప్తంగా ఇస్కాన్‌కు మంచి గుర్తింపు ఉందన్నారు.



# సూపర్ హిట్ మూవీ సీక్వెల్‌కి ముహూర్తం ఖరారు!

తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో వచ్చిన 'జైలర్' భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. రజనీకాంత్ కెరీర్‌లో అతి పెద్ద విజయంగా నిలిచిన జైలర్ సినిమాకు సీక్వెల్ చేయాలని దర్శకుడు ప్లాన్ చేశాడు. రజనీకాంత్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఇప్పటికే కథను రెడీ చేశారు. జైలర్ 2 అనే టైటిల్ కాకుండా విభిన్నంగా ఉండే విధంగా, రజనీకాంత్ మార్క్ మాస్ కనిపించే విధంగా 'హుకూమ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. కథ రెడీ కావడంతో ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నట్లుగా తమిళ సినీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.హుకూమ్ సినిమాకు సంబంధించిన షూటింగ్ పూజా కార్యక్రమాలు డిసెంబర్‌లో జరిగే అవకాశాలు ఉన్నాయి. దర్శకుడు నెల్సన్ దిలీప్ ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ లో బిజీగా ఉన్నారు. డిసెంబర్ రెండో లేదా మూడో వారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి జనవరి చివరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని మేకర్స్ భావిస్తున్నారు. అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి అంటూ తమిళ సినీ వర్గాల ద్వారా తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా రాబోతున్న జైలర్ 2 పై అంచనాలు భారీగా పెంచే విధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ కూలీ సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న కూలీ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా కూలీ ఉంటుంది అంటూ దర్శకుడు ఇతర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. రజనీకాంత్ ఈమధ్య కాలంలో బ్యాక్ టు బ్యాక్ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తూ వస్తున్నారు. ఇటీవల విడుదల అయిన వేట్టయాన్ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్ల వసూళ్లు సాధించింది అంటూ సమాచారం అందుతోంది. ఆయన నుంచి మంచి సినిమా పడితే రూ.500 కోట్ల వసూళ్లు చాలా సింపుల్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# నల్లని బికినీలో దేవియాని శర్మ



తెలుగు ప్రేక్షకులకు రీసెంట్‌గా పరిచయం అయిన నటి దేవియాని శర్మ, గ్లామర్ ప్రపంచంలో తనదైన ప్రత్యేకతను చూపిస్తోంది. సౌందర్యానికి మోడ్రన్ టచ్ కలిపి ఆమె సోషల్ మీడియా ఫాలోయింగ్‌ను పెంచుకుంటూ వస్తోంది. రీసెంట్‌గా దేవియాని తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన బ్లాక్ అవుట్‌ఫిట్ ఫోటోలు వైరల్‌గా మారాయి. ప్రకృతి అందాల మధ్య ఆమె ఆకర్షణీయమైన లుక్ అభిమానులను కట్టిపడేసింది.

ప్రతిఒక్కరూ ప్రత్యేకంగా ఉండాలి అనే క్యాప్షన్ తో తన లైఫ్ స్టైల్ ను హైలెట్ చేసింది. దేవియాని శర్మ మొదట్లో ఫ్యాషన్ మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. కెమెరా ముందు ఉన్న స్టైల్, కాన్ఫిడెన్స్ ఆమెకు మంచి పేరు తెచ్చాయి. తరువాత వెబ్ సిరీస్‌ల ద్వారా సినీ రంగంలోకి అడుగుపెట్టిన దేవియాని, తెలుగు ఇండస్ట్రీలోనూ అవకాశాలను సొంతం చేసుకుంటోంది.

"అనగనగా" వెబ్ సిరీస్ ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయిన దేవియాని, "సైతాన్," "సేవ్ ద టైగర్స్" లాంటి సిరీస్‌లలో తన పాత్రలతో ఆకట్టుకుంది. తొలి వెబ్ సిరీస్‌లతో మంచి గుర్తింపు తెచ్చుకున్న అమ్మడు, తెలుగులో కొన్ని చిన్న సినిమాలు కూడా చేసింది. నటనలో ఉన్న తన ప్రావీణ్యం, పాత్రల ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ ఆమెను మరింత హైలైట్ చేసింది. ప్రస్తుతం దేవియాని కొత్త ప్రాజెక్టులపై దృష్టి పెట్టి బిజీగా కొనసాగుతోంది. "లైఫ్ స్టోరీస్" అనే కొత్త వెబ్ సిరీస్‌లో ఆమె ప్రధాన పాత్రలో నటించనుంది. దేవియాని సోషల్ మీడియా ద్వారా తన వ్యక్తిత్వం, గ్లామర్‌ను హైలెట్ చేస్తూ, నెటిజన్లను ఆకర్షిస్తోంది. తాజా ఫోటోషూట్‌లో ఆమె కేవలం సౌందర్యమే కాకుండా, క్యూట్ లుక్స్ తో కూడా ఆకట్టుకుంది. ప్రకృతి మధ్య ఆమె క్లాసీ లుక్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉంది. ప్రత్యేకంగా బ్లాక్ అవుట్‌ఫిట్‌లో ఆమె పోజు అమేజింగ్ గా ఉందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## sports స్పోర్ట్స్ sports

# ఆర్సీబీకి కెప్టెన్ విరాట్ కోహ్లీనే




వచ్చే ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టుకు విరాట్ కోహ్లీనే కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయని దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. ఈ విషయంపై ఆర్సీబీ యాజమాన్యం అధికారికంగా ప్రకటించనప్పటికీ, జట్టు కూర్పు చూస్తుంటే విరాట్ కెప్టెన్ అవుతాడని, తాను అనుకుంటున్నట్లు తెలిపాడు. పైగా ఇప్పటికే ఆర్సీబీ కెప్టెన్ కోహ్లీనే అని క్రికెట్ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.'వారిని దక్కించుకోవడం సంతోషంగా ఉంది' - ఐపీఎల్ 2025 మెగావేలంలో ఆర్సీబీ దక్కంచుకున్న ఆటగాళ్లపై కూడా యూట్యూబ్ ఛానల్ వేదికగా డివిలియర్స్ స్పందించాడు. మెగావేలంలో పేసర్లు భువనేశ్వర్ కుమార్, జోస్ హేజిల్ వుడ్, లుంగీ ఎంగిడీని దక్కించుకోవడం సంతోషంగా ఉందని తెలిపాడు. ఎంగిడీ ఫామ్ అందుకుంటే అద్భుతమైన ప్లేయర్ అని, ఆర్సీబీకి కొత్త శక్తిని ఇస్తాడని ప్రశంసించాడు."ఏదేమైనా ఆర్సీబీలో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేయగల విన్నింగ్ స్పిన్నర్ లేకపోవడం ఇబ్బందే. ఆర్సీబీ రవిచంద్రన్ అశ్విన్‌ను కోల్పోయింది. చెన్నై సూపర్ కింగ్స్ అతడిని దక్కించుకుంది. యెల్లో జెర్సీలో మళ్లీ అశ్విన్‌ను చూడడం ఆనందంగా ఉంది. అశ్విన్ రూపంలో మంచి స్పిన్నర్‌ను ఆర్సీబీ కోల్పోయింది. ముఖ్యంలో విదేశాల్లో ఆడేటప్పుడు ఇలాంటి స్పిన్నర్ చాలా అవసరం. ఐపీఎల్ పాలకవర్గం, బీసీసీఐ బదిలీ విండోను తీసుకురావాలని నేను కోరుతున్నాను. అప్పుడు వేలంలో అన్ సోల్డ్‌గా మిగిలిపోయిన స్పిన్నర్లను ఆర్సీబీ కొనుగోలు చేయవచ్చు." అని ఏబీ డిలిలియర్స్ వ్యాఖ్యానించాడు.ఆర్సీబీ జట్టుకు 2013-2021 వరకు కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ వ్యవహరించాడు. అతడి సారథ్యంలో ఆర్సీబీ నాలుగుసార్లు ప్లేఆఫ్స్‌కు చేరింది. 2016లో ఫైనల్‌కు చేరి త్రుటిలో కప్పను చేజార్చుకుంది. గత సీజన్‌లో ఆర్సీబీకి కెప్టెన్‌గా ఫాఫ్ డుప్లెసిస్ ఉన్నాడు. అతడిని ఆ జట్టు అట్టిపెట్టుకోలేదు. దీంతో కెప్టెన్‌గా మళ్లీ కోహ్లీనే బాధ్యతలు చేపడతారని క్రికెట్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.ఆర్సీబీ జట్టు వేలంలో దక్కించుకున్న ప్లేయర్స్ - హేజిల్‌వుడ్ (రూ.12 కోట్లు), ఫిల్ సాల్ట్ (రూ.11.50 కోట్లు), జితేశ్ శర్మ (రూ.11 కోట్లు), భువనేశ్వర్ కుమార్ (రూ.10.75 కోట్లు), లివింగ్‌స్టన్ (రూ.8.75 కోట్లు), రసిక్ దర్ (రూ.6 కోట్లు), కృనాల్ పాండ్య (రూ.5.75 కోట్లు), టిమ్ డేవిడ్ (రూ.3 కోట్లు), జాకబ్ బెథెల్ (రూ.2.60 కోట్లు), సుయాష్ శర్మ (రూ.2.60 కోట్లు), దేవ్‌దత్ పడిక్కల్(రూ.2కోట్లు), నువాన్ తుషార (రూ.1.60 కోట్లు), రొమారియో షెఫర్డ్ (రూ.1.50 కోట్లు), ఎంగిడి(రూ. కోటి), స్వప్నిల్ సింగ్ (రూ.50 లక్షలు), మోహిత్ రాథే(రూ.30లక్షలు), అభినందన్ సింగ్(రూ.30లక్షలు), స్వస్తిక్ చికారా(రూ.30లక్షలు), మనోజ్ భాండాగే (రూ. 30 లక్షలు)

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in